Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 132 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 14 నవంబర్ 2025

Companies driven by speed *Choose AP.*

ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES

Summit of Ideas, Impact, and International Partnerships.

For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in



Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 132 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 14 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9
కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల
నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



2లో..

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

**ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ**

**మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్**

**సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం**




**14,15 తేదీల్లో రెండ్రోజులు పాటు సదస్సు**

**తైవాన్ కంపెనీలతో రెండు కీలక ఒప్పందాలు**

**ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు వెల్లడి**

# సిఐఐ సదస్సుకు విశాఖ ముస్తాబు

విశాఖపట్నం:విశాఖలో రెండురోజుల పాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం సముద్రతీర నగరం విశాఖపట్టణం అందంగా ముస్తాబయ్యింది.14,15 తేదీల్లో సిఐఐ సదస్సు జరుగనుండగా... ఇందు కోసం ప్రభుత్వ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ సదస్సును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే విశాఖకు చేరుకుని పలు కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. సీఐఐ సదస్సుకు ముందే వివిధ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఈ ఒప్పందాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. విశాఖపట్నం సీఐఐ పార్టనర్ షిప్ కన్నా ముందే సమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తైవాన్ కంపెనీలతో రెండు కీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోనుందని సీఎం తెలిపారు. ఈ ఒప్పందాల ద్వారా రాష్ట్ర పారిశ్రామికవృద్ధి మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 400 కోట్ల రూపాయిలతో కుప్పంలో 470 ఎకరాల్లో పరిశ్రమ ఏర్పాటు చేస్తుందని.. దీని వలన 50 వేలమందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. మిజోలి ఇండియా జెవి, మిజోలి యూఎస్ఏ, క్రియేటివ్ సెన్సోర్ (తైవాన్), సినేస్టి టెక్నాలజీలు 23 జిడబ్ల్యూహెచ్ ఫ్రికర్సర్ ఫ్రి సింగిల్ క్రిస్టర్ క్యాతోడ్ యాక్టివ్ మెటీరియల్, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్ మ్యానిఫ్యాక్చరింగ్ ఫేసిలిటిని ఓర్వకల్లు, కర్నూలులో రూ.18 వేల కోట్లతో ఏర్పాటు చేయనుంది. వీటివల్ల 2 వేల ప్రత్యక్ష ఉద్యోగాలు రానున్నాయన్నారు.



# ఇళ్ల పథకంలో క్రెడిట్ చోరీ స్కీమ్

**18 నెలల కాలంలో ఒక్క గజం కేటాయింపు ఏదీ**

**ఎక్స్ వేదికగా వైకాపా నేత జగన్ విమర్శలు**

విశాఖపట్నం:ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ 'ఇళ్లన్నీ మేమే కట్టేశాం' అంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

**విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి**

హైదరాబాద్: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.



# ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

**కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం ఆదేశం**

హైదరాబాద్: ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.

మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. తాజాగా ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷జ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హకీంపేట్, రాణిగంజ్, మిధానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై
అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

# బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం

**ఆర్టీసికి 400 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం**




అమరావతి: సూపర్ సిక్స్‌లో భాగంగా స్త్రీ శక్తి పథకాన్ని గత ఆగస్టు నెల నుంచి ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళకూ ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. ఈ మేరకు ఆగస్టు 15 నుంచి అక్టోబర్ వరకూ ఈ పథకానికైన ఖర్చును ఏపీఎస్ ఆర్టీసీకి చెల్లిస్తూ కూటమి సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. మహిళల జీరో ఫేర్ టికెట్ల ఖర్చుకు సంబంధించిన రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేసింది చంద్రబాబు సర్కార్. రెండున్నర నెలల్లో మహిళలకు టికెట్లు జారీ చేసిన మొత్తాన్ని ఆర్టీసీకి చెల్లించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ ఎండీకి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. స్త్రీశక్తి పథకం కోసం ఆర్టీసీకి నిధులు విడుదల చేయడంపై ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు ఆర్టీసీ ఎన్ఎంయూఏ, అలాగే ఆర్టీసీ కార్మిక పరిషత్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖలో ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన



విశాఖపట్నం: విశాఖ ఐటీ హిల్స్‌లో ఐటీ సహా పలు కంపెనీలకు మంత్రి లోకేశ్ భూమి పూజ చేశారు. సెయిల్స్ సాఫ్ట్‌వేర్, ఐస్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఫినోమ్ పీపుల్స్ లిమిటెడ్, రహేజా ఐటీ స్పేస్, రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, వరల్డ్ ట్రేడ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. ఈ పరిశ్రమల ద్వారా రూ.వేల కోట్లు పెట్టుబడులు, వేలాది మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. మంత్రితో పాటు సెయిల్స్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో, ఎండీ కిరణ్, ఫినోమ్ పీపుల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ హరి బైర్రెడ్డి, ఐ స్పేస్ సాఫ్ట్ వేర్ సొల్యూషన్స్ సీఈవో రమేష్‌లు కార్యక్రమంలో పాల్గొన్నారు. రూ.21 కోట్లతో సెయిల్ సంస్థ ఏర్పాటు చేసే ఏఐ ఎక్సలెన్స్ సెంటర్ ద్వారా 430మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు ఎండీ కిరణ్ వెల్లడించారు. డిజిటల్ ఆంధ్రప్రదేశ్, ఇండియా ఏఐ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా ఏఐ, క్లౌడ్ టెక్నాలజీలను ఉపయోగించి అత్యాధునిక ఎంటర్ ప్రైజ్ సొల్యూషన్స్‌పై సెయిల్స్ సాఫ్ట్ వేర్ సంస్థ దృష్టిసారించనుంది.

# ఐదు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు

## అల్‌ఖైదాతో సంబంధం ఉన్న బంగ్లాదేశీయుల గుర్తింపు




న్యూఢిల్లీ: జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం ఐదు రాష్ట్రాల్లో దాడులు నిర్వహించింది. అల్ ఖైదా గుజరాత్ ఉగ్రవాద కుట్రలో అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల ప్రమేయం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఐదురాష్ట్రాల్లోని దాదాపు పది చోట్ల ఎన్ఐఏ తనిఖీలు నిర్వహించింది. పశ్చిమ బెంగాల్, త్రిపుర, మేఘాలయ, హర్యానా, గుజరాత్‌లలో అనుమానితులు, వారి సహచరులకు సంబంధించిన స్థలాల్లో ఎన్ఐఏ బృందాలు సోదాలు చేసినట్లుగా ఎన్ఐఏ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ కేసు 2023లో నమోదైంది. నలుగురు బంగ్లాదేశ్ జాతీయులు మొహమ్మద్ సోజిబ్ మియాన్, మున్నా ఖలీద్ అన్సారీ, అజ్రుల్ ఇస్లాం, అబ్దుల్ లతీఫ్ పేర్లు ఇందులో ఉన్నాయి. నిందితులు ఫేక్ ఐడీలను ఉపయోగించి బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా భారత్‌లోకి ప్రవేశించారు. వారికి నిషేధిత అల్ ఖైదా ఉగ్రవాద సంస్థతో సంబంధం కలిగి ఉన్నట్లుగా గుర్తించారు. బంగ్లాదేశ్‌లోని అల్-ఖైదా కార్యకర్తలకు నిధులు సేకరించడం, బదిలీ చేసినట్లుగా తేలింది. ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. ఎన్ఐఏ నవంబర్ 10, 2023న అహ్మదాబాద్‌లోని ప్రత్యేక కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. గతంలో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ నిషేధిత ఉగ్రవాద సంస్థలు అల్-ఖైదా, భారత ఉపఖండంలోని అల్-ఖైదాతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ పుణెళికు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేసింది. ఏటీఎస్ థానేకు చెందిన ఓ ఉపాధ్యాయుడిని ప్రశ్నించింది. అక్టోబర్ 27న ఏటీఎస్ 37 ఏళ్ల జుబైర్ హంగర్గేకర్‌ను అరెస్టు చేసింది. అతను నిషేధిత సంస్థలతో సంబంధం కలిగి ఉన్నాడని, రాడికలైజేషన్ కార్యకలాపాల్లో పాల్గొన్నాడని ఆరోపణలున్నాయి. దర్యాప్తులో ఏటీఎస్ అతని పాత్రతో పాటు పాకిస్తానీ కాంటాక్ట్ నంబర్‌ను గుర్తించారు.

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్



**407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు.**

2లో..

## కేవీబీపురం మండలం రాయలచెరువు గండిపడి ముంపునకు గురైన ప్రాంతాల బాధితులకు రూ.10 లక్షల వరద సాయం అందించిన శ్రీ సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ




**సుమారు రూ.4.50 లక్షల విలువగల ఎల్.ఈ.డి బల్బులు, దుప్పట్లు, టేబుల్ ఫ్యాన్లు అందజేసిన శ్రీ సిటీ**

**ముంథా తుఫాన్ బాధితులకు సహాయ సహకారాలు అందించిన సంస్థల వారికి ప్రత్యేక అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,నవంబర్ 13:**

ఇటీవల ముంథా తుఫాన్ కారణంగా కేవీబీపురం మండలంలో రాయలచెరువు ఆనకట్ట తెగిపోవడం వల్ల సంభవించిన తీవ్రమైన వరద కారణంగా నష్టపోయిన గ్రామాలలోని బాధిత కుటుంబాలకు సహాయంగా శ్రీ సిటీలోని బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ తమ సామాజిక బాధ్యతలో భాగంగా రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ గారికి చెక్కును బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ హెచ్.ఆర్. అల్తాఫ్ అందించారు. అలాగే ఈ చెక్కుతో పాటు అదనంగా బాధిత ప్రాంతాల వారికి సుమారు రూ. 4.50 లక్షలు విలువగల 1200 ఎల్ఈడి బల్బులు, 750 దుప్పట్లు, 75 టేబుల్ ఫ్యాన్లను శ్రీ సిటి సిబ్బంది అందించారు. అలాగే శ్రీ సిటీలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న వివిధ పరిశ్రమల ద్వారా మరిన్ని సామగ్రి సమీకరించడం జరుగుతున్నదని

ఈ సహాయం త్వరలోనే బాధిత ప్రాంతాలకు పంపిణీ చేసి, కొనసాగుతున్న పునరావాస మరియు పునర్నిర్మాణ కార్యక్రమాలకు మద్దతు అందించనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముంథా తుఫాన్ కారణంగా నష్ట పోయిన బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేయడానికి చొరవ చూపిన బెర్గన్ పైప్ సపోర్ట్స్ పరిశ్రమ వారికి అలాగే ఎలక్ట్రానిక్ పరికరాలను పంపిణీ చేసిన శ్రీ సిటీ యాజమాన్యానికి వారి వంతుగా సహాయ సహకారులు అందించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఈ - ఆటోలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,నవంబర్ 13 :**

జిల్లాలోనీ అన్ని పంచాయితీలలో, గ్రామాల్లో పరిశు భ్రత ను మెరుగు పరిచే దిశగా.. చెత్త సేకరణ చేయడం కోసం ఈ - ఆటో లను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పంపిణీ చేశారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లా పరిషత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ - ఆటో ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్.సి గ్రామాలలో పరిశుభ్రత , శానిటేషన్ కోసం పంచాయతీలకు ఈ ఆటో లను కొనుగోలు చేసి గ్రీన్ అంబాసిడర్ల ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి సంబంధిత పంచాయతీలకు పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. భారత ప్రభుత్వం సామాజిక న్యాయశాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన (%ూహీూ₹% ) పథకం ద్వారా మన జిల్లాలో 221 గ్రామాలు ప్రధానమంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం కింద ఎంపిక కాబడ్డాయని తెలిపారు. ఎస్.సి గ్రామాలు ఇతర గ్రామాల లాగా అభివృద్ధిలో , సంక్షేమ పథకాల అమలులో ముందు ఉండేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ పథకం ద్వారా సెంట్రల్ గ్రాంట్ ను మంజూరు చేస్తుందనీ తెలిపారు. ఎస్.సి గ్రామాలలో ప్రజల ఆరోగ్యం, చదువు, త్రాగు నీరు , స్కిల్ డెవలప్మెంట్ , శానిటేషన్, డిజిటల్ ఇంక్లుషన్ వంటివి ఈ పథకం అమలు చేస్తుందన్నారు. ఎస్.సి గ్రామాల్లో శానిటేషన్, పరిశుభ్రత ఉండేలా సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు మన జిల్లాలో 20 గ్రామాలకు ఈ బిఆటో లను కొనుగోలు చేసి ఆ గ్రామాలకు గ్రీన్ అంబాసిడర్ల ల ద్వారా చెత్త సేకరణ చేయడానికి పంపిణీ చేయడం జరిగినది తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడితూ గ్రామంలో పరిశు భ్రత మరియు పర్యావరణ పరిరక్షణ కోసం సమగ్ర చర్యలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్షి, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ రవి నాయుడు, డి.పి. ఓ సుశీల దేవి, సాంఘిక సంక్షేమ. శాఖ అధికారి విక్రమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏ.పీ.ఆర్.ఎస్ డివిజన్ కార్యదర్శిగా డి టి సత్యనారాయణ

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 13:**



ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆత్మకూరు డివిజన్ సెక్రెటరీగా నందికొట్కూరు మండల డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ,జూనియర్ అసిస్టెంట్ గా పని చేసే రాజశేఖర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా గురువారం తహసిల్దార్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏపీ జి ఈ ఏ నియోజకవర్గం అధ్యక్షులు నరసరాజు అధ్యక్షతన సన్మానించారు. మండల తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్లో నందికొట్కూరు మండల రెవెన్యూ కార్యాలయం నందు పనిచేసే ఉద్యోగులు ఎన్నిక కావడం పట్ల సంతోషంగా ఉందన్నారు.రెవెన్యూ అసోసియేషన్ సభ్యుల సంక్షేమం కోసం హక్కుల కోసం నిబద్ధతతో పని చేయాలని డివిజన్ సెక్రెటరీగా ఎన్నికైన డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణకు,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్నికైన రాజశేఖర్ రెడ్డికి ఆయన అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ డివిజన్ సెక్రెటరీ సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ డివిజన్ సెక్రెటరీగా తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నాడు.ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఉద్యోగస్తుల సంక్షేమం కోసం హక్కుల పరిరక్షణ కోసం జరిగే ఉద్యమాలలో శక్తి వంచన లేకుండా పోరాడుతానని ఆయన తెలిపారు.అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తానని ఇది తన పై నమ్మకం ఉంచిన మరో బాధ్యతగా ఆయన వెల్లడించారు.అనంతరం ఏపీ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆత్మకూర్ డివిజన్ సత్యనారాయణ ను, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ రెడ్డిలను శాలువలు కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానించారు.

## కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సభ జయప్రదం చేయండి.

**: గోడపత్రిక ఆవిష్కరణ**

**:సిపిఐ ఎం ల్ న్యూడెమోక్రసీ జిల్లా**

**కార్యదర్శి :వై. నరసింహులు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్13:**




నందికొట్కూరు విప్లవోద్యమ రథసారథి నిర్మాత ప్రతిఘటన పోరాట రూపశిల్పి కామ్రేడ్ చంద్రపుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ సందర్భంగా స్థానిక సిపిఐ ఎం ల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆఫీసులో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వై. నరసింహులు మాట్లాడుతూ రెండు రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో హైదరాబాదు, బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవంబర్ 19 వ తారీకు జరుగు చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని అని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 19వ తారీఖున సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభలో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి పుస్తక ఆవిష్కరణ ఉంటుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మజీద్ మియ్య, అరుణ్ కుమార్ ఏ ఐ కె ఎం స్ జిల్లా కార్యదర్శి మదనగోపాల్ జిల్లా కోశాధికారి రమణాయశెట్టి జిల్లా నాయకులు శివ పిడిఎసు జిల్లా కార్యదర్శి ఆది కమిటీ సభ్యులు శ్యాం నాయక్, జగదీష్ పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ చేయాలని ప్రజా సంఘాలు ధర్నా



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 13**

సి.బెళగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న రోడ్డును 40 అడుగులకు విస్తరణ చేసి, రోడ్డు నిర్మాణం చేయాలని గురువారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాలతో కలిసి అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ సి.బెళగల్ మండలంలో రోడ్ల నిర్మాణం చేపట్టి దాదాపు 40 సంవత్సరాలు అయిందని, రోడ్డు అంతా పూర్తిగా గుంతల మయంగా మారడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ అనేక మార్లు ఉద్యమాలు చేపట్టిందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి చొరవతో కొత్త రోడ్డు నిర్మాణం ప్రారంభమైందని, రోడ్డు నిర్మాణం కేవలం 23 అడుగుల వెడల్పుతో చేపడుతున్నారని, సి.బెళగల్ మండల కేంద్రంలో నిత్యం భారీ వాహనాలు తిరుగుతుండడం, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటుందని, కావున రోడ్డును 40 అడుగుల మేర విస్తరణ చేసి మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని, తద్వారా ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని వారు తెలిపారు. గతంలో ఇక్కడ పలుమార్లు ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోవడం జరిగిందని అన్నారు. ప్రజల, ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని బెళగల్ కేంద్రంలో రోడ్డును 40 అడుగుల మేర విస్తరణ చేయాలని, అప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అలాగే ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్డును నాణ్యత తో నిర్మించాలని లేనిపక్షంలో లతో కలిసి ఉద్యమంచే పడతామని హెచ్చరించారు. అలాగే సి.బెళగల్ బస్టాండ్ ఆవరణంలో మహిళలకు, స్థానికులకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఇబ్బందులు తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండురంగన్న, ప్రజాసంఘాల నాయకులు జోజి, వెంకటేష్, ఐ టి యు నాయకులు హుస్సేన్, సిపిఎం నాయకులు భాస్కర్, సిఐటియు నాయకులు జైలు, మాబు, అమాలి సంఘం నాయకులు ప్రభుదాస్, నాగన్న, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు







**ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,నవంబర్ 13 :**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ , నగర పాలక సంస్థ మున్సిపల్ కమీషనర్ మౌర్య, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్, షి డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ లు రోజ్మాండ్, సుధా రాణి, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, నియోజక వర్గాల తాసిల్దార్లు, జిల్లాలోని గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల సరళీకరణ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా ఎస్ వెంకటేశ్వర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఎన్ని ఉన్నాయో వాటిని గుర్తించి 164 కొత్త పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు తయారు చేశామని తెలిపారు. జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో 38 పోలింగ్ కేంద్రాలలో ప్రాంతాల మార్పు, 9 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు, 164 నూతన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, 44 పోలింగ్ కేంద్రముల విలీనం చేయడం వలన జిల్లాలో గతంలో ఉన్న 2141 పోలింగ్ కేంద్రము లకు గాను 2261 పెరుగుతాయని తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల వారిని అభ్యంతరాలు ఏమన్నా ఉంటే తెలుపమన్నారు.

## స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం జెండా ఎగరవేస్తాం

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 13**



రాబోయే స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు, ప్రజలందరి సహకారంతో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని సి.బెళగల్ మండల కన్వీనర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం కోడుమూరు మండల కేంద్రంలోని స్నేహ ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మండల కన్వీనర్ల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సి.బెళగల్ మండల తెలుగుదేశం అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియమ, నిబంధనలకు కట్టుబడి ఉంటానని, పార్టీ బలోపేతానికి కష్టపడి తన వంతు సహకారం అందిస్తానని, రాబోవు స్థానిక ఎన్నికల్లో కార్యకర్తలు, ప్రజల సహకారంతో సి.బెళగల్ మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. అనంతరం పార్టీ సిద్ధాంతాలకు, ప్రజలకు విశ్వసనీయంగా పనిచేస్తానని ప్రతిజ్ఞ చేశారు.

ఉత్తేజిత దినపత్రిక

# 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలో భారతదేశం





## విశాఖను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దుతున్నాం

### విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో చంద్రబాబు

విశాఖపట్నం:విశాఖను మోస్ట్ లివబుల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని.. ప్రధాని మోదీ కూడా ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నారని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారు. 2038 నాటికి భారత్ రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుందన్నారు. భారతదేశం 2047కి ప్రపంచంలోనే అగ్రస్థానంలోకి రావటాన్ని ఎవరూ ఆపలేరని కూడా చంద్రబాబు తెలిపారు. ఈూష్ట్ర అభివృద్ధి కోసమే ఓ విజన్ తయారు చేసుకుని అమలు చేస్తున్నామని, దేశంలోని నాలుగు నగరాలకు విజన్ తయారు చేయాలని కేంద్రం నిర్దేశించిందని చంద్రబాబు చెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు. ముంబై, వారణాసి, సూరత్, విశాఖల అభివృద్ధికి ఈ సరికొత్త విజన్ అమలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని చంద్రబాబు అన్నారు.అక్షర క్రమంలో, అభివృద్ధి పోటీలో ఏపీనే ఎప్పుడూ ముందుంటుందని చంద్రబాబు ఈ సందర్భంగా అన్నారు. 'సాగర తీరాన ఉన్న విశాఖ నగరం దేశంలోనే అత్యంత సుందరమైన ప్రాంతం. గత పాలకులు రాష్ట్రాన్ని.. దాని అభివృద్ధిని సర్వనాశనం చేశారు. అందుకే కూటమిగా ప్రజల మద్దతుతో పునర్నిర్మాణం చేస్తున్నాం. రూ.2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ కంటే ముందే చేశాం. 17 నెలల్లోనే రాష్ట్రానికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నాం.' అని చంద్రబాబు అన్నారు. 'గూగుల్ డేటా సెంటర్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో వస్తోంది. అనకాపల్లిలో దాదాపు రూ.1 లక్ష కోట్లతో స్టీల్ ఎ÷-లాంట్ రాబోతోంది. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్. ఈ ఎకనామిక్ రీజన్ సీఈఓ గా.. ఇండస్టీ సెక్రెటరీ యువరాజు వ్యవహరిస్తారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో నేనే స్వయంగా అభివృద్ధిని పర్యవేక్షిస్తాను.' అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో రూ. 2.66 లక్షల కోట్ల ఎంఓయూలు సీఐఐ భాగస్వామ్య సదస్సు కంటే ముందే చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు (వెల్లడిం చారు. 9 జిల్లాలతో ఏర్పాటు చేస్తున్న విశాఖ ఎకనామిక్ రీజియన్ భవిష్యత్ ఆర్థిక శక్తిగా.. ఏపీని నిర్దేశిరచే ఓ మోడల్ కానుందన్నారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ డెవలప్మెంట్ డాక్యుమెంట్ను ముఖ్యమంత్రి , నీతిఆయోగ్ సీఈఓ సుబ్రహ్మణ్యం విడుదల చేశారు. 17 నెలల్లోనే

రాష్ట్రానికి రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తేగలుగుతున్నామని పేర్కొన్నారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్, సుస్థిర అభివృద్ధి

కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విశాఖపట్నం ఇండస్ట్రియల్ రీజియన్ మాస్టర్ ఎ÷-లాన్- 2040కు రూపకల్పన చేశామని, తూర్పుతీరంలో వీఈఆర్ దేశ ఆర్థిక ప్రగతికి గేట్వేగా పనిచేస్తుందని తేల్చిచెప్పారు. విశాఖ ఎకనామిక్ రీజియన్ అథారిటీకి చైర్మన్ హోదాలో తానే స్వయంగా నెలకోసారి అభివృద్ధిని సమీక్షిస్తానని తెలిపారు.

# పెద్దిరెడ్డి భూ అక్రమణలు నిజమే

### త్వరలోనే దానిని స్వాధీనం చేసుకుంటాం

### అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చలపతిరావు

అమరావతి:మాజీమంత్రి పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల కబ్జా నిజమేనని అటవీశాఖ నిర్ధారించింది. దానిని స్వాధీనం చేసుకుంటామని తెలిపింది. ఏపీలో పలుచోట్ల అటవీ భూములను అన్యాక్రాంతం చేశారని అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చలపతిరావు అన్నారు. ఆక్రమణలు గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు కమిటీలు వేసినట్లు చెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూముల కబ్జాపై గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో 32.63 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు కమిటీ నిర్ధరించిందని చెప్పారు. ఆ భూమిని స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని రిట్ పిటిషన్లపై కోర్టులో వాదనలు జరుగుతున్నాయని, ఎక్కడ ఆక్రమణలు ఉన్నా స్వాధీనం చేసుకుంటామని చెప్పారు. అక్రమార్కులను ప్రోత్సహించిన అధికారులపైనా చర్యలు తప్పవన్నారు. పెద్దిరెడ్డి కుటుంబసభ్యుల అధీనంలో అటవీ భూములున్నాయి. ఆయన పేరిట 15 ఎకరాలు, ఇందిరమ్మ పేరిట 10.8 ఎకరాలు, మిథున్రెడ్డి పేరుతో 21 ఎకరాలు, పి.ఇందిరమ్మ పేరిట 9.8 ఎకరాలు ఉన్నాయి. పెద్ది రెడ్డి కుటుంబ సభ్యుల పేర్లతో 74 ఎకరాల వరకు ఉన్నాయి. ఈ భూములకు ఆనుకొని ఉన్న 32.63 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి కుటుంబం ఆక్రమించుకుంది. అటవీ భూముల్లో మామిడి, ఉద్యాన పంటలు సాగు చేశారు. అటవీ భూముల్లో పంటలను పూర్తిగా తొలగించాం. ఆక్రమణదారులపై కేసులు నమోదు చేశాం, కోర్టులో విచారణ జరుగుతోంది. అటవీ

భూముల వివరాలు వెబ్ల్యాండ్లో పెట్టాలని డిప్యూటీ సీఎం పవన్ ఆదేశించారు. సర్వే పూర్తి చేసి స్థలాల వివరాలతో వెబ్ ల్యాండ్లో పెడతాం. అటవీ భూముల ఆక్రమణపై కమిటీ నిర్ధరించింది. ఇతర అనుమతులపై రెవెన్యూశాఖ విచారణ జరుపుతోందని తెలిపారు.

# ద వైల్డ్ ఈస్ట్ బుక్ చదవి షాక్ గురయ్యా

### ఎర్రచందనం అక్రమాలపై అందులో బాగా రాశారు

### డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి



అమరావతి:ఎర్రచందనం అక్రమ రవాణా పై తాను చదివిన ఓ పుస్తకం ఎంతో ఆశ్చర్యానికి గురి చేసిందని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. అక్రమ రవాణాలో ఓ వ్యక్తి తనను తాను ఎలా కింగ్ పిన్లా మార్చుకున్నాడో చూసి షాక్ అయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు పవన్. 'కొంతకాలం క్రితం నేను ది వైల్డ్ ఈస్ట్ చదవడం మొదలుపెట్టాను. ఆ పుస్తకంలోని వివరాలు ఎంతో ఆశ్చర్యకరమైనవి. ఈ పుస్తకం శేషాచలం ప్రాంతం, తూర్పు కనుమలలో ఎర్రచందనం దోపిడీ గురించి చెబుతుంది. మన విలువైన సహజ వనరులను వ్యవస్థ ముందే ఎలా దోచుకున్నారో చూపిస్తుంది. రాజకీయాల వెనుక దాక్కున్న కొంతమంది నాయకులు పూర్తి స్థాయి మాఫియా బాస్లాగా ఎలా వ్యవహరించారో ఇది వెల్లడిస్తుంది. వారిలో ఒక పాత్ర నా దృష్టిని ఆకర్షించింది. దాదాపు ఒక సినిమాలాగా ఎర్రచందనంపై దురాశతో అధికారాన్ని వాడుకుని ఓ చిన్న కాంట్రాక్టర్ మొత్తం నేర సామ్రాజ్యాన్ని ఎలా నిర్మించాడో చూపించాడు రచయిత. మీరు ఆ పుస్తకం చదివినప్పుడు, నేరాన్ని అర్థం చేసుకోలేరు. భూమి, అడవులు, ప్రకృతి, ప్రజలపై ద్రోహాన్ని అనుభవిస్తారు' అని పవన్ కల్యాణ్ తెలిపారు. కాగా, గత శనివారం నాడు తిరుపతి మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. గ్రేడ్ల వారీగా ఎర్రచందనం వివరాలను అధికారులను అడిగి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలుసుకున్నారు. స్మగ్లింగ్కు

గురికాకుండా

ఎర్రచందనాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో చర్చించారు. వైసీపీ పాలనలో రూ.5వేల కోట్ల మేర ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగి ఉంటుందని ఆరోపించారు. దాదాపు లక్షా 30 వేల చెట్లను నరికేశారని తెలిపారు. స్మగ్లింగ్ను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.. ఆ చెట్లను అందరం కలిసి కాపాడుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు.

# ఓటు బ్యాక్ రాజకీయాలతో ప్రమాదం !

భారతదేశ విచ్ఛిన్నమే ఉగ్రవాదుల లక్ష్యంగా ఉంది. దేశాన్ని మతపరంగా మరోమారు విభజించే కుట్రలు సాగుతున్నాయి. ఈ ప్రమాదం పసిగట్టి మన పాలన సాగాలి. ఒకవైపు పాక్ ఉగ్రదాడులను ఎగదోస్తుండగా, ఇప్పుడు బంగ్లాదేశ్ కూడా ఇందుకు తోడయ్యింది. అక్రమ వలసలను నిరోధించే చర్యలను అడ్డకుకుంటున్న వారు దేశద్రోహ కుట్రలను గుర్తించడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కోసం ఓట్ల సమీక్షను కూడా తప్పు పడుతున్నారు. ఓట్ల రాజకీయంలో దేశం ఎలా దెబ్బతింటున్నదో వీరికి అర్థం కావడం లేదు. సరిహద్దుల నుంచి అక్రమంగా వస్తున్న చొరబాటుదారులకు ఆధార్ కార్డులు వచ్చేస్తున్నాయి. ఓటర్లుగా నమోదు అవుతున్నారు. తరవాత రేషన్ కార్డులు కూడా వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇలా లక్షల్లో మనదేశంలో తిష్టవేశారు. వీరందరిని గుర్తించి ఏరిపారేయాలి. వీరితో దేశంలో అస్థిరత ఏర్పడుతోంది. దీనిని సరిహద్దు రాష్ట్రాల పాలకులు అసలు సమస్యగా గుర్తించడం లేదు. దీనిని అడ్డుకోవాలని చూస్తే హిందుత్వవాదులుగా ముద్రవేసి విమర్శలు చేస్తున్నారు. దేశంలో రాజకీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా రాజకీయ చదరంగం ఆడుతున్నాయి. ఎర్రకోట ఘటన నిఘా వైఫల్యమని, పార్లమెంటులో చర్చించాలని చెబుతున్న వారు గతంలో జరిగిన వాటికి సమాధానం చెప్పాలి. జాతి ఐక్యంగా ఉండాల్సిన సమయంలో రాజకీయ నేతల నీచ రాజకీయాలను ప్రతి ఒక్కరూ ఎండగట్టాల్సిందే. ఇకపోతే రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో బాంబుపేలుడు ఘటనలో13 మంది ప్రాణాలు కోల్పోవడం, అనేక మంది క్షతగాత్రులు కావడం అత్యంత విషాదకరం. ఈ ఘటనపై ఇప్పుడు అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. కేవలం భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రమూకలు ఇక్కడ మారణకాండకు తెగిస్తున్నాయన్నది సుస్పష్టం. వైద్యులుగా ప్రాణాలు పోయాల్సిన వారు దగుల్బాజీలుగా మారారు. అలాగే మహిళా వైద్యురాలు సహితం ఇందులో భాగస్వామ్యం అయ్యిందంటే వారు ఎంతటి దుర్మార్గులో అర్థం చేసుకోవాలి. ఇకపోతే ఆహార పదార్థాల్లో విషం కలిపి చంపాలని కూడా ప్రయత్నం చేసిన తీరు బయటపడింది. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థలు కూపీ లాగుతున్నాకొద్ది అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్టులు మరాణ కాండకు తెగబడితే సహించాలన్న ధోరణిలో ఉన్నారు. ఈ దేశాన్ని ఇప్పటికే ముక్కలు చేశారు. భారత్ నుంచి విడివడ్డ పాక్, బంగ్లాదేశ్లో భారత వ్యతిరేక కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇలాంటి వారిని మంచిచేసుకోవడం అన్నది అసాధ్యం. మతం ముసుగులో మారణహోమం చేయాలనుకున్న వారిని మార్చలేం. అలాంటి వారిని ఏరిపారుయడమే విధానం కావాలి. ఇక ఢిల్లీ పేలుళ్ల కుట్రలను శోధించిన కొద్దీ అనేక విషయాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి, ఆత్మాహుతి బాంబర్లుగా తయారు చేసి, రక్తపాతం సృష్టించడమే వారి మతవిధానంగా, ఆచారంగా భావిస్తున్నారు. ఫరీదాబాద్ ఉగ్రపథకంలో కుట్రదారులకు విదేశీ సంబంధాలపై అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా తాజాగా కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తుర్కియేలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్తో ఈ మాడ్యూల్ టచ్లో ఉన్నట్లు నిఘా వర్గాలు కనుగొన్నాయి. ఈ మేరకు మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఉకాసా అంటే అరబిక్లో స్పైడర్. ఫరీదాబాద్ మాడ్యుల్, ఉగ్రసంస్థ జైషే మహ్మద్తో పాటు అన్సర్ ఘజ్వత్- ఉల్ హింద్ అనే సంస్థల నిర్వాహకులకు ఈ ఉకాసాతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆన్లైన్ మెసేజింగ్ ప్లాట్ఫామ్లో డాక్టర్ ఉమర్తో పాటు అతడి సహచరులు ఈ ఉకాసా హ్యాండ్లర్తో సంభాషించి నట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. డాక్టర్ ఉమర్ తో సహా పలువురు 2022లో తుర్కియేలో పర్యటించినట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో అంకారాలో వారు రెండు వారాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ

హ్యాండ్లర్ కూడా అంకారాలో ఉన్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచే ఈ గ్రూప్ను నడపడంతో పాటు వారికి నిధులు కూడా సమకూర్చినట్లు భావిస్తున్నారు. మాడ్యూల్ భారత్లో బహుళ పేలుళ్లకు రూపొందించిన ప్రణాళిక వెనుక ఈ ఉకాసా కీలక పాత్ర పోషించినట్లు గుర్తించారు. హ్యాండ్లర్లతో చర్చించేటప్పుడు నిఘా వర్గాలకు దొరకకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మాడ్యూల్ వెనుక ఓ విదేశీ గ్రూప్ పనిచేస్తుందని స్పష్టంగా తెలుస్తోందని ఓ సీనియర్ అధికారి తెలిపారు. ఈ నెట్వర్క్ కార్యకలాపాల గురించి పూర్తిగా తెలుసుకునేందుకు నిందితులు చేసిన చాట్, కాల్ హిస్టరీలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఉకాసా ను గుర్తించడంతో పాటు అతడికి పాక్ ఉగ్రవాద నిర్వాహకులతో ఉన్న సంబంధాల గురించి తెలుసు కునేందుకు విదేశీ నిఘా సంస్థల సహకారం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా నాలుగు కీలక ప్రాంతాల్లో ఒకేసారి దాడులు జరపాలని నిందితులు ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఐ20, ఎకోస్పోర్ట్తో పాటు మరో రెండు పాత కార్లను కూడా సిద్ధం చేయాలని వారు ప్లాన్ చేసినట్లు సమాచారం. ఇందులో ఐ20 కారులోనే ఎర్రకోట వద్ద పేలుడు జరగ్గా.. ఎకోస్పోర్ట్ కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిగతా రెండు కార్ల కోసం అన్వేషణ కొనసాగుతోంది. ఇకపోతే ఈ ప్లాన్ను అమలుచేసేందుకు 8 మందిని సిద్ధం చేసినట్లు ఆ డైరీల సమాచారంతో అధికారులు గుర్తించారు. ఒక్కో ప్రాంతానికి ఇద్దరు చొప్పున వెళ్లి పేలుళ్లు జరపాలని వీరు పన్నాగం పన్నినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ ఎనిమిది మందిలో ఉమర్, ముజమ్మిల్తో పాటు డాక్టర్ అదిల్, డాక్టర్ షాహీన్ కూడా ఉన్నట్లు తెలిపాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. దీన్నిబట్టి చూస్తే వీరు దాడులకు పక్కా ప్రణాళిక రచించినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఇజ్రాయిల్ తదితర ప్రాంతాల్లో కూడా ఇప్పటికే పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది. ఇప్పుడు భారత్లో వారు ఆడిన ఆటలు సాగకపోవడం వల్లనే ఈ దాడులకు తెగిస్తున్నారు. కాశ్మీర్లో ప్రశాంత వాతావరణం రాకుండా చేశారు. ఇప్పుడు దేశంలో కూడా అలాగే చేయాలనుకుంటున్నారు. ఇలాంటి కుట్రదారులను ముందుగా రాజకీయాలకు అతీతంగా ఎదుర్కోవాలి.

# ఫరీదాబాద్ మాడ్యూల్లో మరో డాక్టర్

న్యూఢిల్లీ: ఫరీదాబాద్ మాడ్యూల్కు సంబంధించి మరో డాక్టర్ను భద్రతాధికారులు అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్కు చెందిన కార్డియాలజిస్ట్ విద్యార్థి డాక్టర్ మహ్మద్ ఆరిఫ్ను కాన్పూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇతడికి ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ నిత్యం టచ్లో ఉండినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎర్రకోట ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణహోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే. గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్లో జరిగాయి. పహల్గాంలో

పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' ఘటన రుజువు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్వర్క్లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. అందుకు ఎంతటి మూల్యమైనా చెల్లించాల్సిందే. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, హిందూ మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి. రెచ్చగొట్టే చర్యలకు లొంగిపోకుండా ఐక్యతేభారత్ బలమని చాటిచెప్పాలి.ఇస్లామిక్ ఉగ్రవాదం ప్రమాదకరము, వినాశకరమైనది. ఉగ్రవాదంపై పోరాడటం అత్యవసరం. ఉగ్రవాదుల హత్యాకాండకూ, వారి విద్వేషపూరిత భావజాలానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రజలు కలసి రావాలి. అలాగే ఇస్లామిక్ ఉగ్రవాదం పట్ల ప్రజలంతా అప్రమత్తంగా వుండాలి.

# ఉగ్రకుట్రకు కేరాఫ్ అల్ ఫలాహ్ వర్సిటీ

న్యూఢిల్లీ: ఢిల్లీ బాంబు పేలుడుఘటన నేపథ్యంలో అల్ ఫలాహ్ వర్సిటీ పేరు తెరపైకి వచ్చింది. ఈ వర్సిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ప్రొఫెసర్లు ఉగ్ర కుట్రలో భాగం కావడంతో దర్యాప్తు సంస్థల దృష్టి ఈ వర్సిటీపై పడింది. దర్యాప్తు అధికారులు వర్సిటీకి చేరుకొని ముమ్మరంగా సోదాలు చేస్తున్నారు. ఈ దర్యాప్తులో కీలక ఆధారాలు బయటపడ్డట్లు తెలుస్తోంది.మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబర్ భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఈ భవనంలోని 13వ నంబర్ గది కీలకంగా మారింది. ముజమ్మిల్కి చెందిన ఈ గది వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కు రహస్య సమావేశ కేంద్రంగా పనిచేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఢిల్లీ, సమీప రాష్ట్రాల్లో పేలుళ్లకు ఈ గది నుంచే కుట్ర చేసినట్లు తేలింది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ప్లాన్ వేసినట్లుగా సమాచారం. ఈ గదిలో సోదాలు చేపట్టిన దర్యాప్తు అధికారులు కొన్ని కెమికల్స్తోపాటూ పెన్డ్రైవ్లు, పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ముజమ్మిల్ గదితో పాటు ఉమర్కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి. డైరీల్లో భారీ ఉగ్ర ప్లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి.మొత్తం 32 వాహనాల్లో పేలుడు పదార్దాలను నింపాలని అనుమానిత ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు పేర్కొన్నారు. మొత్తం 8 మంది అనుమానితులు సుమారు నాలుగు లొకేషన్లలో పేలుడుకు పాల్పడాలని భావించినట్లు తెలుస్తున్నది. పేలుడు పదార్దాలను కొనుగోలు చేసేందుకు వైట్కాలర్ డాక్టర్లు సుమారు 26 లక్షల నిధి సేకరించినట్లు తెలుస్తున్నది. అనుమానితులు డాక్టర్ ముజమ్మిల్ గన్నై, డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, డాక్టర్ షహీన్ సయ్యిద్, డాక్టర్ ఉమర్ నబీ ఆ డబ్బును పోగు చేశారు. అయితే ఆపరేషన్స్ నిర్వహించేందుకు ఆ

డబ్బును డాక్టర్ ఉమర్ వాడినట్లు తెలుస్తున్నది. ఫరీదాబాద్ టెర్రర్ మాడ్యూల్, ఎర్రకోట పేలుడు ఘటనల్లో తీగ లాగే కొద్దీ భారీ ఉగ్ర కుట్ర బయటపడుతోంది. వీరు దేశవ్యాప్తంగా నాలుగు నగరాల్లో దాడులకు పన్నాగం పన్నినట్లు తెలిసింది. ఇందుకోసం 8 మంది సూసైడ్ బాంబర్లను సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ కేసుల్లో నిందితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ డైరీల్లో భారీ ఉగ్ర ఎ÷-లాన్లను గుర్తించినట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. దిల్లీ పేలుడు ఘటన పై దర్యాప్తు చేపట్టిన అధికారులు హరియాణాలోని ఫరీదాబాద్లో గల అల్-ఫలా యూనివర్సిటీని జల్లెడ పడుతున్నారు. ఇక్కడి మెడికల్ కాలేజీలోని బాయ్స్ హాస్టల్ ఉండే 17వ నంబరు భవనం వీరి ఉగ్ర కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో ముజమ్మిల్కు చెందిన 13వ నంబరు గదిలోనే ఉగ్ర కుట్రలకు పథక రచన చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. యూనివర్సిటీ ల్యాబ్ నుంచి కొన్ని రసాయనాలను తీసుకురావాలని ఉమర్, ముజమ్మిల్ ఎ÷-లాన్ చేసినట్లు తెలిసింది. ఈ గదిలో పోలీసులు సోదాలు జరిపి కొన్ని కెమికల్స్, డిజిటల్ పరికరాలు, పెన్డ్రైవ్లను స్వాధీనం చేసుకున్నారు. ఇక, ముజమ్మిల్ గదితో పాటు ఉమర్కు చెందిన 4వ నంబరు గది నుంచి మూడు డైరీలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో కీలక విషయాలు ఉన్నట్లు దర్యాప్తు వర్గాలు తెలిపాయి.





# మైగ్రేన్, జ్వరం తగ్గుతుంది..









ఆయుర్వదంలో ఎన్నో గొప్ప మూలికలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యాన్ని కాపాడతాయి. అలాంటి కొన్ని మూలికలతో టీ చేసుకుని తాగడం మంచిదని ఆయుర్వేద నిపుణుడు దీక్షా భావ్‌సర్ చెబుతున్నారు. ఆయన చెబుతున్న టీ ఏంటి. ఎలా తయారు చేయాలి. దీనిని తాగితే వచ్చే లాభాలు ఏంటో పూర్తి వివరాలు తెలుసుకోండి. ట్యాబ్లెట్స్ బదులు కషాయం.. జ్వరం, తలనొప్పిగా ఉన్నప్పుడు చాలా మంది ట్యాబ్లెట్స్ వేసుకుంటారు. కానీ, వీటి బదులు కషాయాలు వాడితే చాలా మంచిది. అలాంటి ఓ బెస్ట్ కషాయం గురించి ఇప్పుడు చూద్దాం. ఈ కషాయ తయారీకి ఏయే పదార్థాలు కావాలి, దీనిని ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. గులాబీ రేకులని చాలా మంది ఇష్టపడతారు. వీటిని వాసన చాలా బావుంటుంది. ఇవి జ్వరాన్ని తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి. మీ శరీర టెంపరేచర్‌ని తగ్గించడంలో గులాబీరేకులు ముందుంటాయి. ఇది ఫ్లూ టైమ్‌లో హ్యాపీ హార్మోన్స్‌ని విడదల చేయడంలో హెల్ప్ చేస్తాయి. ఇందులో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. అదనపు కార్టిసోల్‌ని తగ్గిస్తుంది. ఇందులోని యాంటీ వైరల్ లక్షణాలు జలుబు, ఫ్లూ సీజన్‌లో వాడడం చాలా మంచిది. దీని వల్ల మంచి నిద్ర మీ సొంతమవుతుంది. థైరాయిడ్, ఒత్తిడి, నిద్రలేమి, వాపు, మొటిమలని దూరం చేస్తుంది.

కరివేపాకు.. వంటల్లో కరివేపాకుని ఎక్కువగా వాడతాం. ఇది ఔషధ గుణాలను కలిగి ఎన్నో సమస్యలని దూరం చేస్తుంది. ఇది జ్వరం, అతిసారం, విరోచనాలు, వికారం, వాంతులు, రక్తహీనత, మధుమేహం, హార్మోన్ల బ్యాలెన్స్ సరిచేస్తుంది.

ధనియాలు.. ధనియాల నీటిని తాగడం వల్ల వైరల్ ఫీవర్ లక్షణాల నుండి రిలాక్స్ అవ్వొచ్చు. ఇమ్యూనిటీని మెరుగ్గా చేస్తుంది. దీని వల్ల మీ టెంపరేచర్‌ని తగ్గిస్తుంది. జీవక్రియని పెంచుతుంది. తలనొప్పి, వాపుని తగ్గిస్తుంది.

# యాంటీబయాటిక్ వాడుతున్నారా..?













బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వైద్యులు యాంటీబయాటిక్స్‌ను ప్రిస్క్రైబ్ చేస్తూ ఉంటారు. యాంటీబయాటిక్ మెడిసిన్స్ బ్యాక్టీరియాన్ని నాశనం చేయడానికీ, వాటి పెరుగుదలను ఆపడానికి సహాయపడతాయి. గొంతు ఇన్ఫెక్షన్స్, యూటీఐ, న్యుమోనియా వంటి అనారోగ్యాలతో పోరాడటానికి యాంటీబయాటిక్స్ సహాయపడతాయి. అయితే యాంటీబయాటిక్స్ వాడితే అతిసారం, కడుపు నొప్పి, వికారం వంటి సమస్యలు ఎదురవుతాయి. యాంటీబయాటిక్స్ వాడేప్పుడూ ఈ సమస్యలను నివారించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు.

యాంటీబయాటిక్ మెడిసిన్ తీసుకుంటున్నప్పుడు ఎలాంటి ఆహారం తీసుకోవాలో డాక్టర్ వరలక్ష్మి తన ఇన్‌స్టాగ్రామ్ పేజ్‌లో వివరించారు. అనారోగ్య సమయంలో జీర్ణవ్యవస్థ బలహీనంగా ఉంటుంది. ఆహారం జీర్ణం చేయడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని బాగా ఉడికించిన ఆహారం తీసుకోండి. అలాగే, ఆహారం వేడిగా తీసుకుంటే.. త్వరగా జీర్ణ అవుతుందని డాక్టర్ వరలక్ష్మి అన్నారు. యాంటీబయాటిక్స్ వాడుతున్నప్పుడు.. కిచిడీ వంటి సాదా ఆహారం తీసుకుంటే మంచి.

మజ్జిగా తాగండి.. భోజనం చేసిన తర్వాత మజ్జిగ తాగితే జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. ఇది మీ ప్రేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది, మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి, ఇవి పేగులలో మంచి బ్యాక్టీరియా అభివృద్ధికి సహాయపడతాయి.మజ్జిగలో 1 చిటికెడు ఉప్పు, అర టీస్పూన్ జీలకర్ర పొడి, చిటికెడు గరంమసాలా వేసుకుని తాగండి. ఇలా చేస్తే.. యాంటీబయాటిక్స్ కడుపుపై ఎటువంటి ప్రతికూల ప్రభావాలను చూపవు.

ఆకలి వేసినప్పుడే తినండి.. యాంటీబయాటిక్స్ మీ ఆకలిని తగ్గిస్తాయి. కాబట్టి, మీకు ఆకలిగా అనిపించినప్పుడే తినండి. ఆకలి పెరగాలంటే గోరువెచ్చని నీరు తాగి నెమ్మదిగా నడవాలి. ఇది మీ ఆకలిని పెంచడానికి సహాయపడుతుంది.

సూప్ తాగండి.. సూప్‌లు మృదువుగా ఉంటాయి, దీంతో త్వరగా జీర్ణం అవుతాయి. శరీరం వాటిని సులభంగా గ్రహిస్తుంది. మీరు కూరగాయల సూప్, బియ్యం గంజి, పెసర పప్పు సూప్ వంటివి చేసుకుని తినండి. ఇవి సులభంగా జీర్ణం అవుతాయి. వికారం కూడా తగ్గుతుంది. ఆరోగ్యం బాలేనప్పుడు.. హైడ్రేట్‌గా ఉండటం చాలా ముఖ్యం. ఇది మీ శరీరం ఇన్‌ఫెక్షన్‌తో పోరాడటానికి, మీ మందులు సరిగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. అలాగే యాంటీబయాటిక్స్ జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం చూపకుండా రక్షిస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రోజుకు 8 గ్లాసుల నీళ్లు తప్పక తాగాలి.

# ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయ్..!



చర్మం మృదువుగా, ప్రకాశవంతంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉండ దు. అయితే, చాలామంది అమ్మాయిలు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బందిపడూ తూ ఉంటారు. సెబమ్ ఎక్కువగా ఉత్పత్తి కావడం, జన్యుపరమైన కారణాలు, వృద్ధాప్యం వంటి కారణాల వల్ల చర్మం ఉపరితలంపై ఓపెనింగ్స్ పెద్దవి కావచ్చు. ఓపెన్ పోర్స్ కారణంగా మొటిమలు, వైట్‌హెట్స్, బ్లాక్‌హెడ్స్, బ్రెక్‌అవుట్స్ వంటి సమస్యలు ఎదురవుతాయి. ఓపెన్ పోర్స్‌ను పూర్తిగా తగ్గించలేనప్పటికీ.. వీటిని కవర్ చేయడానికి కొన్ని ఎఫెక్టివ్ హెూంరెమిడీస్ సహాయపడతాయి.



ముల్తానీ మట్టి.. ముల్తానీ మట్టి ఓపెన్ పోర్స్‌ను కవర్ చేయడానికి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇది చికాకు, చర్మం ఎర్రబడటం వంటి సమస్యల నుంచీ ఉపశమనం అందిస్తుంది. ఇందులోని సహజ శీతలీకరణ గుణాలు చర్మాన్ని శాంతపరు స్తాయి, చర్మంలోని అధిక నూనెను గ్రహిస్తుంది, పేరుకున్న మలినాలను తొలగిస్తుంది. మీరు ఓపెన్ పోర్స్ కారణంగా ఇబ్బంది పడుతుంటే.. ముల్తానీ పట్టిలో రోజ్ వాటర్ కలిపి మృదువైన పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ముఖానికి ప్యాక్‌లా అప్లై చేసుకోండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, చల్లని నీళ్లతో శుభ్రం చేసుకోండి. రోజ్ వాటర్ అందుబాటులో లేకుంటే, పెరుగు, టమాటా రసం కూడా ఉపయోగించవచ్చు. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. ఓపెన్ పోర్స్ కవర్ అవుతాయి.

శనగపిండి.. శెనగ పిండి దశాబ్దాలుగా దాని సౌందర్య ప్రయోజ నాలకు ప్రసిద్ధి చెందింది. ఇది అద్భుతమైన ఎక్స్‌ఫోలియంట్, క్లెన్సర్‌గా పని చేస్తుంది. చర్మం నుంచి అదనపు నూనెను



సమర్థవంతంగా తొలగిస్తుంది. శనగపిండిలో పెరుగు, ఆలివ్ నూనెతో మిక్స్ చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి పట్టించి, వృత్తాకారంలో సున్నితంగా మసాజ్ చేయండి. ఆ తర్వాత 20 నిమిషాల పాటు ఆరనిచ్చి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి. ఫేస్ ప్యాక్‌ని తీసివేసిన తర్వాత మీ ముఖంపై కొన్ని ఐస్ క్యూబ్‌లను సున్నితంగా రుద్దండి.

ఐస్ క్యూబ్స్.. ఓపెన్ పోర్స్ తగ్గించడానికి ఐస్ క్యూబ్స్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. శుభ్రమైన క్లాత్ తీసుకుని దానిలో ఐస్ క్యూబ్ వేసి చుట్టండి. వీటితో 15-30 సెకన్ల పాటు సున్నితంగా రుద్దండి. చల్లని ఉష్ణోగ్రత రక్త నాళాలను సంకోచించడానికి హాయపడతాయి, చర్మాన్ని బిగుతుగా చేస్తుంది. తద్వారా మీ రంధ్రాలు చిన్నవిగా కనిపిస్తాయి. ఇది చర్మానికి రిఫ్రెష్, టోనింగ్ ప్రభావాన్ని అందిస్తుంది. ఓట్స్ చర్మపు చికాకు, దురదను తగ్గిస్తుంది. ఇవి ఓపెన్ పోర్స్‌ను తగ్గించడానికి సహాయపడ తాయి. ఓట్స్‌ను మెత్తగా పొడి చేసి, దానిలో నీళ్లు, తేనె వేసి పేస్ట్‌లా కలపండి. ఈ పేస్ట్‌ను మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. అరగంట తర్వాత, గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఆ తర్వతా మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

# ఒత్తిడి తగ్గుతుంది... ఇమ్యూనిటీ పెరుగుతుంది..!

మూన్ మిల్క్ పేరు మీరు ఎప్పుడైనా విన్నారా..? మూన్ మిల్క్ అంటే లేటెస్ట్ ట్రెండ్ అనుకుంటారేమో.. కానీ ఇది పురాతనమైన ఆయుర్వేద పానీయం. మూన్ మిల్క్ వాత, పిత్త, కఫ దోషాలను సమతుల్యం చేస్తుందని ఆయుర్వేదం చెబుతుంది. అసలు మూన్ మిల్క్ అంటే ఏమిటి? దీన్ని ఎలా తయారు చేస్తారు, దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఈ స్టోరీలో చూద్దాం.

మూన్ మిల్క్ అంటే.. మూన్ మిల్క్‌ను ప్రత్యేకంగా ఆవు పాలతో తయారు చేస్తారు. మీకు కావాలంటే.. బాదం, సోయా, ఓట్స్ పాలతోనూ తయారు చేసుకోవచ్చు. ఈ పాలలో దాల్చినచెక్క, ఏలకులు, పసుపు వంటి ఔషధ గుణాలు మెండుగా ఉండే ఆయుర్వేద మూలికలు ఉంటాయి. పసుపు, మూన్ మిల్క్‌కు అందమైన బంగారు రంగును ఇస్తుంది. అలాగే దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్ గుణాలు.. ఈ పాల సుగుణాలను మరింత పెంచుతాయి.

నిద్ర మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్.. నిద్రను ప్రోత్సహిస్తుంది,









ప్రశాంతమైన నిద్రను అందిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పాలలో అమైనో యాసిడ్ ట్రిప్టోఫాన్ ఉంటుంది. ఇది సెరోటోనిన్, మూడ్-స్టెబిలైజింగ్ హార్మోన్, ఇది నిద్రకు కారణమైన మెలటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. మీరు నిద్రలేమితో బాధపడుతుంటే.. రాత్రి నిద్రపోయే ముందు ఈ పాలు తాగితే మేలు జరుగుతుంది.

ఒత్తిడి తగ్గుతుంది.. మూన్ మిల్క్‌లో ప్రసిద్ధ ఆయుర్వేద మూలికైన ఆశ్వగంధ ఉంటుంది. ఇది శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తాయి, తద్వారా ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మీకు స్ట్రెస్ ఎక్కువైతే.. మూన్ మిల్క్ ఎంతో సహాయపడుతుంది.

రోగనిరోధక శక్తి మెరుగుపరుస్తుంది.. మూన్ మిల్క్‌లో అల్లం, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలు ఉంటాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తాయి. వర్షాకాలం ఈ డ్రింక్ తాగితే.. మీ ఇమ్యూనిటీని బూస్ట్ చేసుకోవచ్చు.

# పార్ట్‌నర్‌పై కోపం రావడానికి ఇవే కారణాలు..







భార్యాభర్తల మధ్య గొడవలు, కోపాలు కామన్ దీనికి చాలా కారణాలు ఉంటాయి. అయితే, రెగ్యులర్‌గా కోపం రావడానికి ముఖ్య కారణాలు ఉంటాయి. వాటి వల్లే ఒకరిపై ఒకరు కోప్పడి వాదించుకుని దూరమవుతారు. అలాంటి సమస్యల్ని ముందుగానే గుర్తించి సరిదిద్దుకోవడం చాలా అవసరం.

ఎక్స్‌పెక్టేషన్స్.. మీ పార్ట్‌నర్ మీరు ఊహించినదాని కంటే తక్కువగా ఏమైనా చేస్తే వారిపై కోపం వస్తుంది. ముందు నుంచి అనుకున్నంతగా వారి అంచనాలను అందుకోకపోతే ఆ బాధతో మీపై కోపమొస్తుంది. అందుకే వారు మీ గురించి ఏమనుకుంటున్నారు. ఏం చేస్తే వారికి నచ్చుతుందో కనుక్కుని ఆ పనులు చేయడం మంచిది.






పరిష్కారం కాని గొడవలు.. ఏవైనా గొడవలు జరిగినప్పుడు అవి పరిష్కారమవ్వకపోతే వాటి కారణంగా మనోవేదన, ఆవేదన వస్తుంది. ఇదే ఎక్కువగా ఆలోచించి కొత్త సమస్యలకి దారి తీసి కోపం పెరుగుతుంది. కాబట్టి, ఏ గొడవలు ఆ టైమ్‌కే సాల్వ్ చేసుకోవడం మంచిది. చిన్న చిన్న గొడవలు కూడా పెద్ద సమస్యలకి దారి తీస్తాయని గుర్తుపెట్టుకోండి.

ఇంపార్టెన్స్ ఇవ్వకపోవడం.. అదే విధంగా మీరు మీ పార్ట్‌నర్‌కి ఇంపార్టెన్స్ ఇవ్వకపోయినా వారికి మీపై కోపమొస్తుంది. దీని వల్ల ఒకరిపై ఒకరికి కోపమొస్తుంది. చిరాకు పెరుగుతుంది. మీ పార్ట్‌నర్ పక్కనే ఉన్నా కూడా వేరేవారిని పట్టించుకోవడం, వారిని చూడడం, ఇష్టపడడం, మాట్లాడడం వంటివి చేస్తే వీరికి చాలా కోపమొస్తుంది.

దూరంగా ఉన్నప్పుడు.. సాధారణంగా మానసికంగా, శారీరకంగా దూరం పెరిగిన ప్పుడు ఇద్దరి మధ్య చాలా దూరం పెరుగుతుంది. అదే విధంగా, ఒకరిపై ఒకరికి కోపం కూడా వస్తుంది. ఇది చాలా ముఖ్యమైన అంశం. అందుకే మీ పార్ట్‌నర్‌కి రెగ్యులర్‌గా టచ్‌లో ఉండడం, ఫ్రెండ్స్‌లా కలిసి పనులు చేసుకోవడం చేస్తుండండి. ఈ కథనాలు ఆ వ్యక్తులు పంచుకున్న అనుభవాలను మాత్రమే తెలియజేస్తుంది. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# రక్తహీనతతో బాధపడుతున్నారా..





ఉదయం లేవగానే హెల్దీ ఫుడ్ తీసుకోవడం చాలా మంచిది. అందులో భాగంగానే డ్రై ఫ్రూట్స్ తినాలి. వీటిలో ముఖ్యంగా ఎండుద్రాక్షలో ఆరోగ్యానికి సంబంధించిన చాలా పోషకాలు ఉన్నాయి. వీటిని నిద్రలేవగానే ఖాళీ కడుపుతో తిని ఆ నీటిని తాగితే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష.. సాధారణంగా నానబెట్టిన ఎండుద్రాక్ష బాడీకి ఎన్నో బెనిఫిట్స్‌ని అందిస్తుంది. ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు పోషకాలతో పాటు అనేక స్థాయిల్లో ఆరోగ్యాన్ని కాపాడే గుణాలు ఉన్నాయి. ఖాళీ కడుపుతో దీన్ని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

పొట్ట సమస్యలు దూరమవ్వడం.. మన రక్తంలో అసిడిటీ పెరగడం, శ్వాసకోశ వ్యవస్థలో అసిడిటీ పెరగడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. కానీ, ఎండు ద్రాక్షని నానబెట్టి ఆ నీటిని తాగడం వల్ల బాడీకి పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా అందుతాయి. దీని వల్ల మన పొట్టలోని యాసిడ్స్ అదుపులో ఉండి కడుపుకి సంబంధించిన సమస్యలు దూరమవుతాయి.

టాక్సిన్స్.. బాడీలో టాక్సిన్స్ ఉండడం మంచిది కాదు. వీటిని లివర్ బయటకు పంపుతుంది. మారుతున్న జీవనశైలి, ఆహారం వల్ల కాలేయ పనితీరు ప్రభావితమవుతుంది. కాలేయం ఫెయిల్ అయితే కాలేయాన్ని తొలగిస్తారు. అలా కాకుండా ఎండుద్రాక్ష నానబెట్టిన నీరు హెల్ప్ అవుతుంది. ఈ నీటిని తాగితే లివర్ డీటాక్సీఫై చేయడానికి హెల్ప్ అవుతుంది. ఎండుద్రాక్షను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయాన్నే పరగడపున తీసుకుంటే బాడీ కూడా డీటాక్సీఫై అవుతుంది. ఎండుద్రాక్షలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన కాలేయంలో పిత్తాన్ని ఉత్పతి చేయడానికి హెల్ప్ అవుతుంది.



జీర్ణ సమస్యలు.. ఎండుద్రాక్షలో కరగని ఫైబర్, సహజ ద్రవాలు ఉంటాయి. కాబట్టి, నానబెట్టిన నీటిని పరగడపున తాగితే మన జీర్ణక్రియ మెరుగవుతుంది. ప్రేగులు శుభ్రంగా మాతరతాయి. మలబద్ధకం దూరమవుతుంది. మన పొట్టని నేచురల్‌గానే క్లీన్ చేయడానికి ఈ వాటర్ బెస్ట్ రెమిడీ అని చెప్పొచ్చు. అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యల్ని దూరం చేయడానికి ఈ నీరు హెల్ప్ చేస్తుంది

రక్తహీనత.. నానబెట్టిన కిస్‌మిస్ నీటిని తీసుకోవడం వల్ల మనకు ఐరన్, బి కాంప్లెక్స్ విటమిన్లకి గొప్ప మూలం. ఇవి మన బాడీలో ఎర్రరక్తకణాల సంఖ్యని పెంచుతాయి. మనం తినే ఆహారంలోని ఐరన్‌ని గ్రహించేందుకు ఇవి సాయపడతాయి.

# అలాంటి వారిపై పీడీ యాక్ట్..

ఏపీ: ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. యూరియా సహా ఎరువుల అక్రమ నిల్వ, సరఫరాకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని భావిస్తోంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఎరువులు లభ్యత, సరఫరాపై సమీక్ష నిర్వహించిన ఆయన.. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ తప్పుడు ప్రచారం నమ్మవద్దని కోరారు. అందుబాటులో యూరియా ఉందని.. కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు.

అక్రమంగా తరలించే వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలనీ ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. ఎరువులు సరఫరా, పంపిణీపై ఏలూరులో మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి నాదెండ్ల మనోహర్.. రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తోందన్న నాదెండ్ల మనోహర్.. ఏలూరు జిల్లాలో యూరియా సరఫరా, నిల్వలపై వాస్తవాలు తెలుసుకునేందుకు సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. యూరియా విషయంలో వైసీపీ అబద్ధాలు ప్రచారం చేస్తూ.. రైతుల గుండెల్లో అలజడి రేపేందుకు కుట్ర చేస్తోందని ఆరోపించారు. రైతుల సమస్యను రాజకీయ కోణం నుంచి చూస్తూ విషప్రచారం చేస్తున్నారన్న నాదెండ్ల మనోహర్.. వైసీపీ నేతలకు నిజంగా రైతులపై ప్రేమ ఉంటే వైసీపీ ప్రభుత్వం హయాంలో కొన్న ధాన్యానికి ఎందుకు సొమ్ము చెల్లించలేదని ప్రశ్నించారు. ఏపీలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారానికి రాగానే రైతులకు ధాన్యం బకాయిలను చెల్లించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయ లబ్ది కోసం వైసీపీ కుతంత్రాలకు పాల్పడుతోందని ఆరోపించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతాంగానికి భరోసా ఇస్తూ ముందుకు వెళ్తున్నారని మంత్రి వివరించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఏలూరు జిల్లాలో ఇప్పటి వరకు 33,762 మెట్రిక్ టన్నులకు గాను 32,757 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామన్నారు. ఉద్యాన పంటలైన పామాయి ల్, పత్తి మిర్చి రైతులు ఎరువుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చా రు. ఖరీఫ్ సీజన్ తరహాలోనే ఉద్యాన పంట లకు కూడా సరైన సమయానికి ఎరువులు అందిస్తామ న్నారు. యూరియా పంపిణీ కోసం ఏలూరు జిల్లాలో 530 పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేశామన్న నాదెండ్ల మనోహర్..అక్రమంగా ఎరువుల తరలింపు అడ్డుకునేందుకు 22చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని.. ఇప్పటి వరకు 12 కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

# ప్రేమ కోసం టవరెక్కాడు..



గుంటూరు: జిల్లా తెనాలి సమీపంలోని పాండురంగ పేటలో అశోక్ అనే యువకుడు సెల్ టవర్ ఎక్కి హల్‌చల్ చేశాడు. సోమవారం మద్యం మత్తులో సెల్‌టవర్ ఎక్కి అశోక్ హడావిడి చేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళన చెందారు. విజయనగరం జిల్లా బొబ్బిలి సమీపంలోని నగుళ్ల గ్రామానికి చెందిన అశోక్.. కొన్నేళ్ల క్రితం ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని తెనాలి వచ్చి.. తాపీ పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిరపడ్డాడు. ఇదే ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమిస్తున్నానంటూ సోమవారం సెల్‌టవర్ ఎక్కాడు. తాను ప్రేమించిన అమ్మాయిని తీసుకొస్తేనే.. కిందికి దిగుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. స్థానికులు అతడికి నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. తాను ప్రేమించిన బాలికతో కనీసం ఫోన్లో అయినా మాట్లాడించాలని డిమాండ్ చేశాడు. ఈ లోపల స్థానికులు త్రీటౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి ఎంత చెప్పినా వినలేదు. ఇంతలో ఓ పెద్దావిడ.. కిందికొస్తే అమ్మాయినిచ్చి పెళ్లిచేస్తానంటూ అశోక్‌ని నమ్మించింది. చివరికి మూడు గంటల హైడ్రామా అనంతరం అందరూ బతిమలాడడంతో అశోక్ కిందకి వచ్చాడు. ఆ తర్వాత బాలిక బంధువులు, స్థానికులు కలిసి అశోక్‌ని చితక్కొట్టారు. పోలీస్ కానిస్టేబుల్ ఎంత అడ్డుకున్నా స్థానికులు ఆగలేదు. మొత్తానికి అక్కడి నుంచి అశోక్‌ను పోలీసులు స్టేషన్‌కు తరలించారు.

# పలువురు ఐఏఎస్‌ల బదిలీ..

ఏపీ: ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీలు చేపట్టింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ నియమితులయ్యారు. టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ గతం లోనూ పనిచేశారు. ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా ఉన్న శ్యామలరావును బదిలీ చేసిన ప్రభుత్వం.. ఆయన స్థానంలో అనిల్ కుమార్ సింఘాల్‌ను టీటీడీ ఈవోగా మరోసారి నియమించింది. శ్యామలరావును జీఏడీ ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా సీహెచ్ శ్రీధర్ నియమితులయ్యారు. రోడ్లు భవనాలు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కృష్ణబాబును నియమించారు. ఇక పరిశ్రమలు, కార్మిక శాఖ కమిషనర్‌గా శేషగిరిబాబు నియమితులయ్యారు. కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శిగా సౌరభ్ గౌర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా అనంతరామ్, ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ కుమార్‌ను నియమించారు. రెవెన్యూ (ఎండోమెంట్) కార్యదర్శిగా హరి జవహర్‌లాల్‌ను ప్రభుత్వం నియమించింది. మొత్తం 11 మంది ఐఏఎస్ అధికారులను ఏపీ ప్రభుత్వం బదిలీ చేసింది. మరోవైపు ఐఏఎస్ అధికారుల బదిలీలపై ఏపీ ప్రభుత్వం గతకొన్ని రోజులుగా కసరత్తు జరిపింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు.. స్వయంగా ఈ అంశాన్ని పర్యవేక్షించారు. మంచి పనితీరు కనబరిచిన వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో బదిలీల నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టడం ఇది రెండోసారి. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఐఏఎస్ బదిలీలు చేపట్టింది. అప్పట్లో టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ ను నియమించింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల పాటు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్ కొనసాగారు. ఆ తర్వాత బదిలీ కాగా.. ఇప్పుడు మరోసారి అనిల్ కుమార్ సింఘాల్ టీటీడీ ఈవోగా బాధ్యతలు చేపట్టనుండటం విశేషం.

# నూజివీడు ట్రిపుల్ ఐటీలో ప్రొఫెసర్‌పై విద్యార్థి కత్తితో దాడి..



నూజివీడు: ఎంటెక్ చదువుతున్న విద్యార్థి వినయ్ ఇవాళ పరీక్షకు హాజరయ్యారు. అయితే సదరు విద్యార్థి ల్యాబ్‌కు సరిగా రావడం లేదని ప్రొఫెసర్ గోపాలరాజు ప్రశ్నించారు.. ఆ విద్యార్థిని పరీక్షకు అనుమతించకపో వడంతో.. ఆ కోపంలో విద్యార్థి ప్రొఫెసర్‌పై కత్తితో దాడి చేశాడు.. అనంతరం హాస్టల్‌లోకి పారిపోయాడు.

వెంటనే సిబ్బంది, విద్యార్థులు ప్రొఫెసర్‌ను ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆయనకు వైద్యులు చికిత్స అందించారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు చెప్పారు. ప్రొఫెసర్ గోపాలరాజు ఎంటెక్ డిపార్ట్‌మెంట్ ఇంఛార్జ్‌గా ఉన్నారు. పోలీసులు ఈ ఘటనపై విచారణ చేస్తున్నారు. ప్రొఫెసర్‌పై దాడి చేసిన విద్యార్థిని వెంటనే పట్టుకున్నారు.. అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రొఫెసర్ గోపాలరాజుపై విద్యార్థి కత్తితో దాడి ఘటనతో ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఉద్రిక్తంగా మారింది.

నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు గేట్-2026 పరీక్ష గురించి అవగాహన కల్పించారు. స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో ఒక సెమినార్ నిర్వహించారు. హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కాంపిటేటివ్ ఎగ్జామ్ సెల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఏస్ ఇంజనీరింగ్ అకాడమీకి చెందిన మణిమోహన్ త్రినాథ్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. గేట్ పరీక్ష యొక్క ప్రాముఖ్యతను, దాని ద్వారా కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు.

గేట్ పరీక్ష నిర్మాణం, సిలబస్ గురించి మణిమోహన్ త్రినాథ్ విద్యార్థులకు తెలిపారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి గొప్ప సంస్థల్లో చదవడానికి, ప్రభుత్వ ఉద్యోగాలకు గేట్ స్కోర్ చాలా ముఖ్యమని ఆయన అన్నారు. గేట్ పరీక్షకు ఎలా సిద్ధం కావాలో కూడా ఆయన వివరించారు. గేట్ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఒక మాక్ పరీక్షను నిర్వహిస్తామని ఆయన చెప్పారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులు తమ సన్నద్ధత స్థాయిని తెలుసుకోవచ్చు. అంటే, తాము ఎంతవరకు సిద్ధంగా ఉన్నామో తెలుసు కోవడానికి ఇది ఉపయోగపడుతుంది అంటున్నారు.

# వైఎస్సార్ మనవడి పొలిటికల్ ఎంట్రీ..

ఏపీ: కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు వైఎస్ రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?.. తల్లికి అండగా ఉండేందుకు రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్నారా?..ఇంటి దగ్గర అమ్మమ్మ విజయమ్మ ఆశీర్వాదం తీసుకున్న తర్వాతే రాజారెడ్డి కర్నూలు ఉల్లి మార్కెట్‌కు వచ్చారనే చర్చ జరుగుతోంది. షర్మిల తనయుడు రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీ ఖాయమంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. వైఎస్ రాజారెడ్డి తల్లి షర్మిలతో కలిసి అమ్మమ్మ విజయమ్మ దగ్గరకు వెళ్లారు. అమ్మమ్మ ఆశీర్వాదం తీసుకుని కర్నూలు పర్యటనకు బయల్దేరినట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. రాజారెడ్డి, షర్మిలలు వైఎస్ విజయమ్మను కలిసి బయటకు వచ్చిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. విజయమ్మ బయటకు వచ్చి మరీ షర్మిల, రాజారెడ్డికి వీడ్కోలు పలికి వెళ్లారు. షర్మిల తల్లి విజయమ్మను హత్తుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తున్నారంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో రాజకీయ అరంగ్రేటం చేయనున్నట్లు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. అయితే రాజారెడ్డి పొలిటికల్ ఎంట్రీపై షర్మిల స్పందించారు.. కర్నూలు మార్కెట్‌లో పర్యటించిన సమయంలో అవసరమైనప్పుడు తన కుమారుడు రాజకీయాల్లోకి వస్తారని క్లారిటీ ఇచ్చారు.

వైఎస్ షర్మిల ఇవాళ కొత్త బస్టాండ్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చారు. అక్కడ రైతుల్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉల్లి రైతుల పంటకు మద్దతు ధర ప్రకటించే వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని హామీ ఇచ్చారు. క్వింటా ఉల్లిగడ్డకు రూ.600 కూడా ధర లేదన్నారు షర్మిల. గతేడాది క్వింటా ఉల్లి రూ.4500 ఉందన్నారు. ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా రూ.1200కు కొంటున్నామని చెబుతోందని.. కానీ రైతులు ఎందుకు రూ.600కే అమ్ముకుంటున్నారో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క రైతు దగ్గర కూడా రూ.1200కు కొనడం లేదని.. ప్రభుత్వం క్వింటా ఉల్లిని రూ.2400కు కొనాలన్నారు. ప్రభుత్వం కొంటున్నామని చెబుతున్న ధరలకు, రైతులు అమ్ముతున్న ధరలకు తేడా ఉందన్నారు. పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఇద్దరు రైతులపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలన్నారు.

# 10 రోజుల్లో రాష్ట్రానికి 23,592 మెట్రిక్ టన్నుల యూరియా.!



ఏపీ: తెలుగు రాష్ట్రాల రైతులను ఇప్పుడు ప్రధానంగా ఇబ్బంది పెడుతున్న సమస్య యూరియా. సకాలంలో వర్షాలు కురిసినప్పటికీ, అవసరమైన మేరకు యూరియా అందుబాటులో లేకపోవటంతో రైతన్నలకు కష్టాలు తప్పడం లేదు. డిమాండ్‌కు అవసరమైన మొత్తంలో యూరియా అందుబాటులో ఉందని ప్రభుత్వాలు చెప్తున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో మాత్రం వాస్తవాలు వేరేగా ఉంటున్నాయి. యూరియా, ఎరువుల కోసం సొసైటీల వద్ద రైతులు పడిగాపులు కాయాల్సి వస్తోంది. కేంద్రాల వద్ద క్యూలైన్లు, రాత్రి వేళ జాగారాలు కూడా అక్కడక్కడా చోటుచేసుకుంటున్న పరిస్థితి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు ప్రభుత్వం తీపికబురు వినిపించింది. రాష్ట్రంలో యూరియా సరఫరా, తురకపాలెం మరణాలు, ఉల్లి కొనుగోళ్లు వంటి అంశాలపై సీఎం నారా చంద్రబాబు నాయుడు సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూరియా అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. రైతులకు యూరియా సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రస్తుతం 80,503 మెట్రిక్ టన్నుల యూరియా ఉన్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. 23,592 మెట్రిక్ టన్నుల యూరియా మరో పది రోజుల్లోగా ఏపీకి రాబోతున్నట్లు తెలియజేశారు. ఈ నేపథ్యంలో యూరియా సమస్య లేకుండా చూడాలన్న సీఎం.. ఎవరైనా యూరియా బ్లాక్ మార్కెటింగ్ చేస్తున్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఎరువుల కేటాయింపుపై కేంద్రమంత్రి జేపీ నడ్డాతోనూ సీఎం చంద్రబాబు మాట్లాడారు. కాకినాడ రేవుకు వస్తున్న నౌకలో ఏడు రేక్‌ల యూరియాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించాల్సిందిగా జేపీ నడ్డాను చంద్రబాబు కోరారు. చంద్రబాబు ప్రతిపాదనకు కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రైతులకు యూరియా ఇబ్బందులు తప్పే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు వచ్చే రబీ సీజన్‌లోనూ రైతుకు యూరియా పంపిణీపై ఇప్పటి నుంచే అధికారులు ప్రణాళికలు రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎరువులపై రైతులకు భరోసా అందించాలని చంద్రబాబు సూచించారు. మరోవైపు కర్నూలు మార్కెట్‌లో ఉల్లి కొనుగోళ్లపై సమీక్షించిన చంద్రబాబు.. క్వింటా ఉల్లి ధర 1200 రూపాయలకు తగ్గకూడదని స్పష్టం చేశారు. అంతకంటే తగ్గితే ఆ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందంటూ ఉల్లి రైతులకు ఊరట నిచ్చేలా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు తురకపాలెం వరుస మరణాలపైనా చర్చించిన చంద్రబాబు.. ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ ఉండాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.



# తీరనున్న ట్రాఫిక్ కష్టాలు.. అక్కడ అండర్‌పాస్ నిర్మాణం..

విశాఖ: రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన విషయంలో ఏపీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. కేంద్ర సహకారంతో ఓ వైపు జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తూనే.. రాష్ట్ర రహదారుల అభివృద్ధి మీద కూడా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే విశాఖవాసుల ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖలోని ఎన్ఏడీ నుంచి ఎయిర్‌పోర్టు మార్గంలో కొత్తగా అండర్‌పాస్ నిర్మించనున్నారు. 12.5 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఈ అండర్ పాస్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు (గణబాబు), వీఎంఆర్డీఏ కమిషనర్ కేఎస్ విశ్వనాథన్ చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు.

వీఎంఆర్డీఏ ఈ అండర్‌పాస్ నిర్మాణం చేపడుతోంది. ఎన్ఏడీ - ఎయిర్‌పోర్టు కారిడార్ వెంట ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. 14 మీటర్ల వెడల్పు, 30 మీటర్ల పొడవు, 5.5 మీటర్ల ఎత్తుతో ఈ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తి అయితే భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండవని అధికారులు చెప్తున్నారు. కాకానినగర్, నావల్ ఆర్మ్ డిపో రహదారిలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఉండదని.. ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని చెప్తున్నారు. ఈ అండర్‌పాస్‌కు రెండు వైపులా సర్వీస్ రోడ్లు, ఫుట్ పాత్ కూడా నిర్మించనున్నారు. శంకుస్థాపన సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గణబాబు.. ఈ అండర్‌పాస్ నిర్మాణం పూర్తై అందుబాటులోకి వస్తే ఈ చుట్టుపక్కల ప్రాంతాలవాసులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయన్నారు. అలాగే అనుసంధానం కూడా మెరుగుపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత మెట్రో రైల్ ప్రాజెక్టు రూట్‌కు అనుగుణంగా అండర్‌పాస్ డిజైన్ ఉందని ఎమ్మెల్యే వివరించారు. జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ ప్రమాణాలకు అనుగుణంగా అండర్ పాస్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గంలో వీఎంఆర్డీఏ నిధులతో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మరోవైపు దీనికి సమీపంలో చేపట్టిన రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్న వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్.. ఈ నెలాఖరులోగా అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు.

# కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. ఈ జిల్లాల్లో భారీ వానలు..



ఏపీ: వాసులకు ముఖ్య గమనిక.. రాష్ట్రంలో మంగళవారం భారీ వర్షాలు కురవనున్నాయి. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు, పొలాల్లో పనిచేసే కూలీలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు.

ఆంధ్రప్రదేశ్‌వాసులకు అలర్ట్.. రాష్ట్రంలో మంగళవారం కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. పిడుగులు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో వర్షం కురిసే సమయంలో చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. మరోవైపు సోమవారం సాయంత్రం 5 గంటల సమయానికి అత్యధికంగా విశాఖ జిల్లా పెందుర్తిలో 80.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. అలాగే అనకాపల్లి జిల్లా కె.కోటపాడులో 68 మిమీ, గంధవరంలో 61.5 మిమీ, శ్రీకాకుళం జిల్లా నర్సన్నపేటలో 55మిమీ చొప్పున వర్షపాతం నమోదైనట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

మరోవైపు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ చెప్తోంది. ముఖ్యంగా పిడుగులతో పాటు వానలు పడే సమయంలో బయట పనులు, కార్యక్రమాలు ఆపుకోవటం మంచిదని సూచిస్తోంది. అలాగే పొలాల్లో పనిచేసే రైతులు, బహిరంగ ప్రాంతాల్లో పనిచేసే వ్యక్తులు, గొర్రెలు, పశు వుల కాపరులు తమకు సమీపంలోని సురక్షితమైన భవనాలలోకి వెళ్లాలని సూచిస్తోంది. పిడుగులు పడే సమయంలో బహిరంగ ప్రదేశాల్లో ఉంటే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఒకవేళ ఇంట్లో ఉంటే తలుపులు మూసివేయాలని.. ఉరుముల శబ్దం ఆగిన 30 నిమిషాల తర్వాత వరకూ ఇంట్లోనే ఉండాలని సూచించింది. పిడుగులతో కూడిన వానలు పడుతుంటే చెరువులు, చెట్లు, టవర్ల కింద నిలబడరా దని సూచించింది. ఎలక్ట్రికల్ వస్తువులు, ఎలక్ట్రానిక్ వాహనాలు, ఛార్జర్లు, ఫోన్లు వంటివి ఉపయోగించకపోవటం ఉత్తమమని సూచించింది. అలాగే పాడుబడిన భవనాలు, పొంగిపొర్లే వాగులు, కల్వర్టుల సమీపంలోకి వెళ్లవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.



# ఉగ్ర కుట్రనా?

# దద్దరిల్లిన ఢిల్లీ.. భారీ పేలుళ్లు..

## ఉగ్రమూకల ఏరివేత తక్షణ కర్తవ్యం !

ఉగ్రవాదులను అణచివేయడంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. అలాంటి వారిని ఏరిపారేయాల్సిందే. ఇంతకాలం పాక్ నుంచి ఉగ్రవాదులు వచ్చి దాడులు చేస్తూ ఉండేవారు. సరిహద్దుగుండా వచ్చి దాడులకు తెగించేవారు. తాజాగా ఢిల్లీ ఎర్రకోట ఘటనతో ఇక్కడి వారినే ఎంపిక చేసుకుని శిక్షణ ఇస్తున్నట్లుగా తేలిపోయింది. ఇలాంటి ఉగ్రవాద సంస్థలను గుర్తించి వాటిని లేపేయాలి. అలాగే ఇక్కడ ఉగ్రవాదులుగా తయారవుతున్న వారిపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని ఖండఖండాలుగా నరికి కాకులకు గద్దలకు వేయాలి. అమయాకుల ప్రాణాలు తీస్తున్న వారు ఎవరైనా నడిరోడ్డుపై ఉరితీయాల్సిందే. ఎందుకంటే ఎర్రకోట పేలుడు ఘటనతో పాటు, ఫరీదాబాద్ వ్యవహారంలో మనదేశానికి చెందిన వారే ఉండడం, అందులో ఓ లేడీ డాక్టర్ కూడా ఉండడం ఆందోళన కలిగించే విషయం. పాక్‌లోని ఉగ్రమూకలకు నాయకత్వం వహిస్తున్న వారు ఇక్కడి వారిని ఇస్లామిక్ టెర్రరిజంలోకి లాగి విధ్వంస రచన చేస్తున్నారు. ఇలాంటి వారిని గుర్తించి అంతమొందించాల్సిందే. ఇక్కడ చట్టం ముందు నిలబెడతామంటే కదురదు. ఇలాంటి వారికి ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసి వెనువెంటనే ఉరితీతలు అమలు చేయాలి. అప్పుడే ఉగ్రమూకల్లో చేరాలనుకునే వారికి భయం కలుగుతుంది. పహల్గామ్ హత్యాకాండ తరవాత పాక్‌పై దాడి చేసి ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసినా వారిలో మార్పు కానరావడం లేదు. సరికదా మరింతగా రెచ్చిపోతున్నారనడానికి తాజా ఎర్రకోట పేలుడు ఘటనను చూడాలి. ఢిల్లీలో చోటుచేసుకున్న ఈ దురాగతం వెనుక కశ్మీర్ నుంచి వచ్చిన ఉగ్రవాదుల హస్తం ఉన్నదని తేలింది. ఈ ఉగ్రవాద సంఘటన సాయంత్రం జరిగితే ఆ సమయానికి కొద్ది గంటలముందే ఢిల్లీ సరిహద్దుల్లోని ఫరీదాబాద్‌లో రెండు ఇళ్లపై భద్రతాబలగాలు దాడి చేసి అక్కడ 2900 కిలోల పేలుడు సామగ్రి, రైఫిళ్లు, పిస్టళ్లు స్వాధీనం చేసుకు న్నాయి. ఈ రెండు సంఘటనల వెనుక పాకిస్థాన్‌లో ఉన్న అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలు జైషే మహమ్మద్, అన్సర్ ఘజ్వవత్ ఉల్ హింద్ ప్రమేయం ఉన్నదని తేలింది. అయితే ఇందులో కశ్మీర్‌కు చెందిన విద్యాధికులైన వైద్యులు ఉగ్రవాదులుగా ప్రత్యక్షమయ్యారని హోంశాఖ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఆందోళన కలిగించే విషయం. ఈ క్రమంలో ఆపరేషన్ కగార్ లాంటిదే కశ్మీర్‌లో చేపట్టాలి. నిరంతరం అక్కడ ఇల్లిల్లూ గాలించాలి. నిఘా పెంచాలి. 1999లో భారత విమానం హైజాక్‌కు గురైన తర్వాత భారత్ విడుదల చేసిన ఉగ్రవాది మసూద్ అజర్ స్థాపించిన సంస్థే జైషే మహమ్మద్ ద్వారా మసూద్ అజర్ పాకిస్థాన్ నుంచి భారత్ వ్యతిరేక ఉగ్రవాద కార్యకలాపాలు నిర్వహిస్తూనే ఉన్నాడు. 2001లో పార్లమెంటు పైన, 2019లో పుల్వామాలో సైనికులు ప్రయాణిస్తున్న బస్సుపైన దాడుల వెనుక మసూద్ హస్తం ఉన్నది. అతడి ఉగ్రవాద చర్యల పాక్ ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోంది. ఇప్పుడు ఆయన సోదరి సదియా సైతం మహిళా విభాగాన్ని నెలకొల్పి ఉగ్రవాద మహిళలను మన దేశంలో ప్రవేశపెట్టిందని వార్తలు వస్తున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణ మనవద్ద ఓ మహిళా డాక్టర్ పట్టుబడడమే. అంతేగాకుండా ఉగ్రవా చర్యలకు ఆమె విరాళాలు సేకరించడం కూడా ఆందోళన కలిగిస్తోంది. పహల్గామ్ సంఘటన తర్వాత కూడా జమ్మూ కశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయనడానికి తాజా ఘటనే నిదర్శనం. కాశ్మీర్ నుంచి ఉగ్రవాదులు పేలుడు సామగ్రిని భారీ ఎత్తున సరఫరా చేయగలుగుతున్నారని ఎర్రకోట, ఫరీదాబాద్ సంఘటనలు నిరూపిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, గుజరాత్‌తో పాటు దేశంలోని అనేక ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీ చేశారు. అప్రమత్తంగా ఉండాలని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు సందేశం పంపారు. దేశ వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లలో తనిఖీలు కూడా ప్రారంభ మయ్యాయి. మన భద్రతా దళాలు గతంలో కంటే ఎక్కువగా గూఢచార సమాచారం సేకరించి అనేక మంది ఉగ్రవాదులను హతమార్చి, ఎన్నో దాడులు చేస్తూనే ఉన్నాయి. అయినా ఉగ్రమూకులు చెలరేగిపోతూనే ఉన్నాయి. ఈ ఘటన తరవాత ఎవర్నీ వదిలి పెట్టబోమని భూటాన్ పర్యటనలో ఉన్న ప్రధానమంత్రి మోడీ ప్రకటించారు. హోంమంత్రి అమిత్ షా, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా అత్యసవర సమీక్షలు చేసి గట్టిగానే హెచ్చరికలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి అమిత్ షా, ఎన్ఐఏ అధికారులు, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సమావేశాలు నిర్వహించారు. ఉగ్రవాద దాడుల్లో సైనికులు, ప్రజలు మరణించినప్పుడల్లా ఇలాంటి భద్రతా సమావేశాలు జరుగుతూనే ఉంటాయి. ఉగ్రవాదుల్ని వదిలిపెట్టబోమని మన నేతలు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంటారు. అయితే భారత్‌లో పాక్ ఉగ్రవాదానికి అడ్డుకట్ట వేయడంలో ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదని ప్రజలు కోరుకుంటున్నారు. పాక్‌పై గతంలో ఆపరేషన్ సిందూర్ అర్ధంతరంగా నిలిపి వేయడంపైనా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తం అయ్యింది. పహల్గామ్ సంఘటన తర్వాత భారత పాకిస్తాన్‌ల మధ్య నాలుగు రోజుల పాటు యుద్ధం లాంటి దాడి జరిగింది. యుద్ధం తీవ్రమవుతున్న దశలో అనూహ్యంగా కాల్పుల విరమణ జరిగింది. కాల్పుల విరమణ తర్వాత ప్రధాని మోదీ దేశ ప్రజలనుద్దేశించి అత్యంత కీలకమైన ప్రకటన ఒకటి చేశారు. 'భారతదేశం తన సైనిక చర్యను కేవలం తాత్కాలికంగా నిలిపివేసింది. భవిష్యత్‌లో పాకిస్తాన్ ఎటువంటి దాడి చేసినా భారత్ తిరిగి తీవ్రమైన ప్రతీకారం తీర్చుకుంటుంది. ఎవరి ప్రమేయం లేకుండా భారత్ స్వంత నిర్ణయం తీసుకుని పాక్‌కు బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. అణు హెచ్చరికలతో బెదరించలేరని కూడా అన్నారు. తాజాగా రాజధాని ఢిల్లీలోనే పాక్ ప్రేరిత ఉగ్రవాదులు దాడులు చేశారు. కాబట్టి ఎలాంటి చర్యలు ఉంటాయన్న విషయంలో ప్రజల్లో చర్చ సాగుతోంది. అందువల్ల ఉగ్రవాదులకు బుద్ధి చెప్పే విషయంలో కఠిన వైఖరితోనే ఉండాలి. భారత్ గడ్డపై ఉగ్రవాద చర్యలకు పాల్పడితే అంతే సంగతులు అన్న హెచ్చరిక ఉండాలి. భారత్‌తో పెట్టుకోలేమని గట్టిగా బుద్ధి చెబితే తప్ప ఈ రాక్షసకాండ ఆగదు. పాక్ విసయంలో మనం నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిందే. ఇస్లామిక్ తీవ్రవాదంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందే.

## ఉగ్రకుట్రలో పాల్గొన్న వారంతా వైద్యులే

### టెర్రర్ మాడ్యూల్ వెనక ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్

### పోలీసుల అదుపులో కాశ్మీర్‌కు చెందిన అహ్మద్

న్యూఢిల్లీ: ఫరీదాబాద్‌లో భద్రతాధికారులు నిర్వహించిన ఆపరేషన్‌లో ఉగ్ర కుట్రల్లో భాగమైనవారు వైద్యులని తేలడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. తాజాగా ఈ టెర్రర్ మాడ్యూల్ వెనక ఉన్న ప్రధాన సూత్రధారిని కూడా అధికారులు గుర్తించారు. అతడే ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్.

జమ్మూకశ్మీర్ పోలీసులు ఇప్పటికే ఇర్ఫాన్‌ను అరెస్టు చేశారు. అతడి గురించి ఆరాతీయగా.. కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇర్ఫాన్‌ది జమ్మూకశ్మీర్‌లోని షోపియాన్ ప్రాంతం. వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోయడంలో కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. గతంలో అతడు శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలో పారామెడికల్ సిబ్బందిగా పని చేశాడు. నౌగామ్‌లోని ఓ మసీదులో కలిసిన విద్యార్థులతో సంబంధాలు కొనసాగించాడు. పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్ర సంస్థ నుంచి ప్రేరణ పొందిన ఇర్ఫాన్.. ఫరీదాబాద్‌లోని వైద్య విద్యార్థులకు ఉగ్రవాద భావజాలాన్ని నూరిపోసినట్లు తెలుస్తోంది. జైషేకు సంబంధించిన వీడియోలను పదేపదే విద్యార్థులకు చూపించినట్లు సమాచారం. ఇంటర్నెట్ కాల్స్‌తో అఫ్గానిస్థాన్‌లోని కొంతమందితో సంప్రదింపులు జరిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఉగ్రవాద భావజాలాన్ని విద్యార్థుల్లో అణువణువునా నింపినట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. డాక్టర్ ముజమ్మిల్, ఉమర్‌లు ఈ మిషన్‌లో చురుగ్గా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మాడ్యూల్‌ను ఇర్ఫాన్ రూపొందించినట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

ఈ మాడ్యూల్ బయటపడిన నేపథ్యంలో భయాందోళనకు గురైన ఉమర్ దిల్లీ పేలుడుకు కారణమైనట్లు తెలుస్తోంది. ఉమర్‌కు ఇర్ఫాన్‌తో ప్రత్యక్ష సంబంధాలు ఉన్నట్లు వెల్లడైంది.

ఇక, ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్ ఈ మాడ్యూల్‌కు ఫైనాన్షియర్‌గా ఉన్నట్లు నిఘా వర్గాలు తెలిపాయి.

## మా సోదరుడు అమయాకుడు

### ఎవరో అతడిని ఉగ్రకుట్రలో ఇరికించారు

### డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ సోదరుడి వెల్లడి

హైదరాబాద్:దేశంలో పెను విధ్వంసం సృష్టించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్‌ను గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ ఏటీఎస్ పోలీసులు ఆదివారం గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలో అరెస్టు చేసారు. మొహియుద్దీన్ అరెస్టుపై కుటుంబ సభ్యులు స్పందించారు. మొహియుద్దీన్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ.. తన సోదరుడు మంచోడని, ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేశాడు. తన సోదరుడికి ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు తెలియదని చెప్పాడు. ఒకవేళ తమ సోదరుడు తప్పు చేస్తే కఠినంగా శిక్షించండని ఒమర్ ఫారూఖీ అన్నాడు. చార్మినార్‌లోని రెహమానియా మదర్సాలో మౌలనాగా పనిచేస్తున్న ఒమర్ ఫారూఖీ మాట్లాడుతూ 'మా సోదరుడు మొహియుద్దీన్ ఎవరో ట్రాప్ చేసి ఈ కుట్రలో ఇరికించారు. మా బ్రదర్‌కు ఉగ్రవాద కార్యకలాపాలతో లింక్స్ ఉన్నట్లు మాకు తెలియదు. నవంబర్ 5న బిజినెస్ డీల్ ఉందని చెప్పి ఇంట్లో నుంచి గుజరాత్ బయల్దేరాడు. 9వ తేదీన ఏటీఎస్ వారు నాకు ఫోన్ చేసి మీ సోదరుడికి ఉగ్రవాదులతో సంబంధాలు ఉన్నాయని, అరెస్ట్ చేశాం అని చెప్పారు. మొహియుద్దీన్ నివాసాన్ని ముట్టొద్దు, 2 రోజుల్లో వచ్చి ఆయన రూమ్‌లో ఉన్న సామగ్రి స్వాధీనం చేసుకుంటాం అని ఏటీఎస్ పోలీస్ చెప్పారు. ఇంటికి ఏటీఎస్ పోలీసులు వచ్చారు, సామాన్లు సీజ్ చేసి తీసుకువెళ్లారు. ఏటీఎస్ అరెస్టు చేసినవారిలో మరో ఇద్దరు ఆజాద్ సులేమాన్ షేక్, మొహమ్మద్ సుహైల్ వారితో మాకు ఎలాంటి లింక్స్ లేవు' అని అన్నాడు. మొహియుద్దీన్ ఆముదం గింజల నుంచి రెసిన్ విషం తయారు చేసినట్లు నిఘా వర్గాల అనుమానించాయి. అందులో వాస్తవం ఏంటో మాకు తెలియదు. ఈ విషాన్ని మంచినీటి వ్యవస్థ, దేవాలయ ప్రసాద నీటిలో కలపాలని కుట్ర జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. పాకిస్తాన్ హ్యాండ్లర్ అబూ ఖదీజా నుంచి టెలిగ్రాంలో ఆదేశాలు అందినట్లు ఏటీఎస్ వారు కనుగొన్నట్లుగా తెలుస్తుంది. మొహియుద్దీన్ ఫోన్లో లొకేషన్ ఆఫ్ చేసి, చాటింగ్ టెలిగ్రామ్ ద్వారా మాత్రమే ఇదంతా చేశాడా అన్నది మాకు తెలియదు. ఇంట్లోనే రెసిన్ తయారీ ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఏటీఎస్ పోలీస్ తెలిపారు. సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మొయినుద్దీన్ తిరిగిన మార్గాలపై పోలీస్ ఫోకస్ పెట్టారేమో. కేంద్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరపాలన్నాడు. మొహియుద్దీన్ 2007-2013 మధ్య చైనాలో మెడిసిన్ చదివాడు. 2021లో వివాహం అయింది. కొంతకాలం అమెరికాలో ఉద్యోగం చేశాడు. రాజేంద్రనగర్ అసద్ మంజిల్, పోర్ట్‌వ్యూ కాలనీలో నివాసం ఉంటున్నాం. వీరి స్వస్థలం ఖమ్మం. 20 ఏళ్లుగా కుటుంబం హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది.

## ఢిల్లీ పేలుడులో కీలక మలుపు

### వెలుగులోకి వచ్చిన సిసి టివి దృశ్యాలు

న్యూఢిల్లీ: ఢిల్లీ బాంబ్ పేలుడు యావత్తు దేశాన్ని కలవరపాటుకు గురిచేసింది. ప్రశాంతంగా ఉన్న దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఎర్రకోట ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర కారు బ్లాస్ట్ అయింది. పెద్ద ఎత్తున విస్ఫోటనం జరగడంతో ఒక్కసారిగా ఏం జరిగిందో తెలియక ప్రజలు అయోమయానికి గురయ్యారు. అక్కడికక్కడే కొందరు ప్రాణాలు కోల్పోగా.. ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరు ప్రాణభయంతో పరుగులు తీశారు. తాజాగా బాంబ్ బ్లాస్ట్‌కు సంబంధించిన సిసి టివి దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. సోమవారం సాయంత్రం 6:50 గంటల ప్రాంతంలో ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నెంబర్-1 సమీపంలో ట్రాఫిక్ సిగ్నల్ ఉంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇందులో హ్యుందాయ్ ఐ20 కారు ఒక్కసారిగా పేలిపోయింది. అధిక తీవ్రతతో కూడిన పేలుడు సంభవించింది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డు అయ్యింది. సీసీటీవీ ఫుటేజ్ ఈరోజు వెలుగులోకి వచ్చింది. ఇక ఈ పేలుడులో ఇప్పటి వరకు 12 మంది చనిపోగా.. పలువురు గాయపడ్డారు. ప్రస్తుతం దర్యాప్తు సంస్థలు తీవ్రంగా విచారణ జరుపుతున్నారు. ఇదిలా ఉంటే ఫరీదాబాద్‌లో అరెస్టైన డాక్టర్ ముజమ్మిల్ నుంచి కీలక విషయాలను రాబట్టాయి. ఎర్రకోట దగ్గర జరిగిన దాడి దీపావళి నాడు ప్లాన్ చేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి. దీపావళి నాడు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో దాడి చేయాలని ప్లాన్ చేశామని.. అనంతరం ఆ ప్లాన్ రద్దు చేసుకున్నట్లుగా ముజమ్మిల్ దర్యాప్తు అధికారులకు చెప్పినట్లుగా సమాచారం. ఇక ఈ పఎ÷-లాన్‌ను జనవరి 26, 2026న అమలు చేయాలని ప్రణాళిక వేసుకున్నామని.. ఇందులో భాగంగానే ఎర్రకోట చుట్టు పక్కల ప్రాంతాలను గుర్తించినట్లుగా ముజమ్మిల్ పోలీసులకు తెలియజేసినట్లుగా వర్గాలు పేర్కొన్నాయి.

## వరుస దాడులతో ఉక్కిరి బిక్కిరి

### ఒత్తిడి తట్టుకోలేకే ఎర్రకోట వద్ద పేలుళ్లు విచారణలో ఆసక్తికర విషయాలు వెల్లడి

న్యూఢిల్లీ: ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుడు ఘటనపై ప్రాథమిక దర్యాప్తులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఢిల్లీ-ఎన్సీఆర్, జమ్మూకశ్మీర్ పుల్వామాలోని పలు ప్రాంతాలలో భద్రతా సంస్థలు ఇటీవల దాడులు జరిపి భారీఎత్తున పేలుడు పదార్థాలను పట్టుకున్నాయి. దీంతో ఉగ్రవాదుల్లో ఒత్తిడి మరింత అధికమైంది. ఈ ఒత్తిడిని ఎదుర్కోలేకనే అనుమానితుడు తొందరపడి బ్లాస్టర్ చేశారని అధికారులు వెల్లడించారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో ఈ నెల 9, 10 తేదీల్లో అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో దాదాపు 3000 కిలోల పేలుడు పదార్థాలు, డిటోనేటర్లు, టైమర్లు సహా పలు బాంబు తయారీ సామగ్రినీ స్వాధీనం చేసుకున్నారు అధికారులు. భద్రతా సంస్థలు వాటిని పట్టుకోవడానికి జరిపిన దాడుల కారణంగా భయాందోళన, నిరాశ కారణంగా పేలుడు సంభవించిందని నిఘా వర్గాలు ప్రాథమికంగా అంచనా వేశాయి. ఈ నేపథ్యంలో బాంబును పూర్తిగా తయారు చేయకుండానే పేలుడుకు పాల్పడినట్టు నిర్ధారణ అవుతోంది. అయితే.. ఈ ఘటనలో పేలుడులో వినియోగించిన పదార్థాలేవో ఇంకా గుర్తించలేదని పోలీసులు తెలిపారు. అనుమానిత మాడ్యూళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారించి అరెస్ట్ చేయడం వల్ల ఓ పెద్ద పెను ప్రమాదం తప్పిందంటూ అంచనా వేశారు.




# సినిమా ప్రమోషన్‌లో రాజమౌళి స్టైలే వేరు

సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడం ఓ ఆర్ట్. అది బాగా తెలిసిన వ్యక్తి రాజమౌళి. ఆయన పబ్లిసిటీ స్ట్రాటజీనే వేరు. ఆయన క్రియేటివ్ ఆలోచనలతో ఆ రీచ్ ఎక్కడికో వెళ్లిపోతుంది. అయితే పబ్లిసిటీలో కూడా రెగ్యులర్‌గా కాకుండా ఆయన కొత్త ఒరవడి తీసుకొస్తారాయన. ప్రస్తుతం మహేష్ బాబుతో చేస్తున్న 'ఎస్ఎస్ఎంబీ29' విషయంలో ఆయన థాట్స్ అన్ని భిన్నంగా ఉన్నాయి. మమూలుగా స్టార్ హీరోల సినిమాలంటే ఎంట్రైర్ మీడియా అక్కడే ఉంటుంది. ఆయా ఈవెంట్‌లను ఛానళు అన్ని ప్రమోట్ చేస్తాయి. కానీ 15న జరగబోయే గ్లోబ్‌ట్రోట్ ఈవెంట్‌ను జక్కన్న ఎక్స్‌క్లూజివ్‌గా జియో, హాట్‌స్టార్‌కి ఇచ్చేశారు. అలాగే ఈ సినిమా అప్డేట్స్ విషయంలో కూడా కొత్త ఎత్తుగడను ఫాలో అవుతున్నారు. ముందు నుంచీ కూడా ఎలాంటి అప్‌డేట్ ఇవ్వకుండానే సినిమాకు విపరీతంగా హైప్ తీసుకొచ్చిన రాజమౌళి.. ఇప్పుడు ఏ అప్‌డేట్ లేకుండానే డైరెక్ట్‌గా కంటెంట్ మీడియాకు వదిలేస్తున్నారు. ఇందులో విలన్‌గా నటిస్తున్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ లుక్ అందుకు ఉదాహరణ. ఆ లుక్ వచ్చేవరకు అది వస్తుందన్న సమాచారం కూడా లేదు.సోమవారం 'సంచారి' అనే పాటను విడుదల చేశారు. దీనిపై కూడా ముందస్తు సమాచారం ఏమీ లేదు. డైరెక్ట్ రిలీజ్ చేసేశారు. ఆ పాట వస్తుందని సినిమా సర్కిల్స్‌లోనే చాలా మందికి తెలీదు. ముందుగా పాట యాపిల్ మ్యూజిక్‌లో స్ట్రీమ్ అయింది, తర్వాత యూట్యూబ్‌లో దర్శనమిచ్చింది. కాకపోతే రిలీజ్ అయిన తర్వాత రావాల్సిన రీచ్ ఇప్పటికే వచ్చేసింది. మామూలుగా ఇలాంటి పాట వస్తుందంటే ఫస్ట్ సింగిల్ వస్తుందని, లేదా ఇంకేదో అప్‌డేట్ ఇస్తామని పోస్టర్ రూపంలో ముందుగా సమాచారం ఇస్తారు. ఏ సమయానికి వస్తుందో సమయం కూడా చెబుతారు. ఈ మధ్యన భారీ బ్జడెట్ చిత్రాలన్నీ చేసే పని ఇదే. కానీ రాజమౌళి తీరు చూస్తుంటే ఆ పాత పద్ధతికి స్వస్తి చెప్పినట్లు అర్థమవుతుంది. ఈ సినిమాను జనాల్లోకి తీసుకెళ్లడానికి కొత్త పద్ధతి ఫాలో అవుతున్నట్లు తెలుస్తోంది.



# రష్మిక మూవీ గర్ల్‌ఫ్రెండ్ సక్సెస్ మీట్

## ముఖ్య అతిథిగా వస్తోన్న విజయ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించిన సూపర్ హిట్ చిత్రం ది గర్ల్ ఫ్రెండ్ సినిమాకు రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా.. దీక్షిత్ శెట్టి కథానాయకుడిగా నటించాడు. గీతా ఆర్ట్స్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకు మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. వీకెండ్‌తో కాకుండా వీక్ డేస్‌లో కూడా ఈ చిత్రానికి హౌస్ ఫుల్ బోర్డులు కనిపించాయి. అయితే ఈ సినిమా సాధించిన విజయం పట్ల చిత్రబృందం నవంబర్ 12న సక్సెస్ మీట్ నిర్వహించబోతుంది. ఈ సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా స్టార్ నటుడు విజయ్ దేవరకొండ రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ వేడుక మరింత గ్రాండ్‌గా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఎంగేజ్‌మెంట్ తర్వాత రష్మిక, విజయ్ ఒకేసారి వేదిక మీద కనిపించబోతుండటంతో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. గర్ల్ ఫ్రెండ్ సినిమా కథ విషయానికి వస్తే.. భూమా (రష్మిక మందన్న) పీజీ చేయడానికి హైదరాబాద్ లోని ఓ కాలేజ్ లో జాయిన్ అవుతుంది. అదే కాలేజ్ లో పీజీ చేయడానికి వచ్చిన విక్రమ్ (దీక్షిత్ శెట్టి) భూమాని చూసి ఇష్టపడతాడు. భూమా కూడా విక్రమ్ ని ఇష్టపడుతుంది. విక్రమ్ కి జెలసీ, పోసిస్సివెన్స్ ఎక్కువ. తనది పాత కాలం మనస్తత్వం. విక్రమ్ తో రోజులు గడుపుతున్నకొద్ది భూమాకి కొన్ని విషయాలు అర్థమవుతూ వస్తుంటాయి. రిలేషన్షిప్ లో ఓ చిన్న బ్రేక్ కావాలని అడుతుంది. ఆ తర్వాత ఏం జరిగింది? విక్రమ్ ఎలా రియాక్ట్ అయ్యాడు ? ఈ కథలో దుర్గా (అను ఇమ్మానుయేల్) పాత్ర ఏమిటి? చివరికి భూమా ఎలాంటి నిర్ణయం తీసుకుందనేది మిగతా కథ.



# పెద్దిలో రహ్మాన్‌తో జానీ మాస్టర్

## ఫోటో చూసి మండిపడుతున్న నెటిజన్లు

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ ఇటీవల ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్‌తో కలిసి ఒక ఫోటో దిగిన విషయం తెలిసిందే. ఈ ఫోటోను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు జానీ. రామ్ చరణ్ నటిస్తున్న పెద్ది సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ఘటన జరిగింది. అయితే జానీ ఈ ఫోటోను పంచుకున్న వెంటనే కొంతమంది నెటిజన్లు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తితో కలిసి ఫోటో దిగడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ రెహమాన్‌ని తప్పుబట్టడమే కాకుండా జానీ మాస్టర్‌పై విమర్శలు గుప్పించారు. దీనికి సంబంధించిన వివాదం ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. అయితే జానీ మాస్టర్ వివాదం విషయం రెహమాన్‌కి తెలియదని అందుకే అతనితో కలిసి దిగి ఉంటాడని పలువురు ఆరోపిస్తున్నారు. సింగర్ చిన్మయ్ కూడా ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ.. రెహమాన్ సర్‌కి ఈ వివాదం గురించి తెలియదు. తెలిసి ఉంటే అతడితో కలిసి దిగి ఉండకపోవచ్చంటూ చిన్మయి తెలిపింది. మరోవైపు లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తిని మళ్లీ సినిమాల్లోకి ఎలా తీసుకున్నారంటూ చిత్రబృందం ప్రశ్నిస్తున్నారు నెటిజన్లు.




# ఫిక్షనల్ క్రైమ్ డ్రామా కాంత

మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ కాంత. సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో వస్తోంది. రానా కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది దుల్కర్ సల్మాన్ టీం. కాంతను ముందుగా లక్కీభాస్కర్‌తోపాటు షూట్ చేయాలనుకున్నాం. ఫస్ట్ లుక్ టెస్ట్ పూర్తి చేసినప్పుడు ఇద్దరు డైరెక్టర్లు అక్కడే ఉన్నారు. ఇద్దరు డైరెక్టర్ల టీమ్స్ కూడా రెండులుక్స్‌లో ఉన్న కామన్ థింగ్‌ను కనుగొనేందుకు ప్రయత్నించాయి. కాంతలో 80s పీరియాడిక్ లుక్‌లో మారిపోవాల్సి ఉంటుంది. మీరు ఈ రెండు లుక్స్ కూడా సరిపోల్చుకోవచ్చు. కాంతలో క్లీన్ షేవ్ లుక్‌లో కనిపించాల్సి రావడంతో అది సాధ్యం కాలేదు. కాంత ప్రొడక్షన్స్ పనుల్లో ఆలస్యం కూడా దీనికి ఒక కారణమంటూ చెప్పుకొచ్చాడు దుల్కర్ సల్మాన్. ఇండియన్ యాక్టర్, సినిమాటిక్ సింగర్‌గా పాపులర్ అయిన ఎంకే త్యాగరాజ భగవతార్ ప్రయాణం స్పూర్తిగా సాగే ఫిక్షనల్ క్రైం డ్రామా అని అన్నాడు దుల్కర్ సల్మాన్. అంతేకాదు కాంత సాధారణ పీరియాడిక్ డ్రామా కాదని.. మోడ్రన్ సినిమా చూసిన అనుభూతిని ఇస్తుందని చెప్పారు రానా, దుల్కర్ సల్మాన్. ఇప్పటికే కాంత మూవీ నుంచి చేసిన అమ్మాడివే సాంగ్, రేజ్ ఆఫ్ కాంత ట్రాక్ సినిమాలపై హైప్ క్రియేట్ చేస్తున్నాయి. కాంత సినిమాకు దుల్కర్ సల్మాన్‌తోపాటు టాలీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి వన్ ఆఫ్ ది ప్రొడ్యూసర్‌గా

# డింపుల్ హాయతికి కలిసి వచ్చేనా ?



సునీల్ కుమార్ రెడ్డి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న 'గల్ఫ్'మూవీతో నాయికగా తెరంగేట్రమ్ చేసిన డింపుల్ హయతీ ఈ మధ్య కాలంలో తన నటనకంటే వివాదాస్పద అంశాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచింది. 2023లో ఓ పోలీస్ ఆఫీసర్ తో తగవు పడిన విషయంలోనూ, కొద్ది నెలల క్రితం ఇంటి పనమ్మాయి ఇచ్చిన ఫిర్యాదుతోనూ డింపుల్ హయతీ, ఆమె భర్త విక్టర్ డేవిడ్ మీడియాలో కెక్కారు. తెలుగులో రెండేళ్ళ క్రితం గోపీచంద్ 'రామబాణం'సినిమాలో చివరిగా నటించిన డింపుల్ హయతీకి ఆ తర్వాత మరే సినిమాలోనూ ఛాన్స్ దక్కలేదు. అయితే తాజాగా మాస్ మహరాజా రవితేజ నటిస్తున్న 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' లో ఆమె హీరోయిన్ గా నటిస్తోంది. డింపుల్ హయతీతో పాటు ఈ సినిమాలో ఆషికా రంగనాథ్ మరో హీరోయిన్. విశేషం ఏమంటే ఆషికా రంగనాథ్... రవితేజ సరసన నటించడం ఇదే మొదటిసారి కానీ డింపుల్ హయతీ గతంలో రవితేజతో 'ఖిలాడీ' (ఐఠత్గి÷జీటఠి) మూవీలో నటించింది. ఆ సినిమాలో తన గ్లామర్ తో, డాన్స్ తో డింపుల్ ఆడియెన్స్ ను మెప్పించినా... సినిమా మాత్రం కమర్షియల్ గా సక్సెస్ కాలేదు. ఆ తర్వాత వచ్చిన 'రామబాణం' కూడా నిరాశకే గురిచేసింది. దాంతో ఇప్పుడు అమ్మడి ఆశలన్నీ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సినిమా మీదనే ఉన్నాయి. సంక్రాంతి కానుకగా రాబోతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ ఒక వేళ హిట్ అయితే... డింపుల్ హయతీ మళ్ళీ ట్రాక్ లోకి వచ్చే ఆస్కారం ఉంటుంది. మరికొన్ని అవకాశాలు లభించి, కెరీర్ ఇంకొంతకాలంగా సాఫీగా సాగిపోతోంది.



# బ్యాడ్ గర్ల్ చూడదగ్గ మూవీ అంటున్న శోభిత

ఇండస్ట్రీలో వివాదాస్పదమైన సినిమాలు చాలానే ఉన్నాయి. బ్యాడ్ గర్ల్ చిత్రంపై అక్కినేని కోడలు శోభితా ప్రశంసలు కురిపించింది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్ గా మారింది. అక్కినేని కోడలిని అంతగా మెప్పించిన సినిమా ఏది అంటే.. బ్యాడ్ గర్ల్ అంజలి శివరామన్ ప్రధాన పాత్రలో వర్ష భరత్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం బ్యాడ్ గర్ల్. వెట్రిమారన్, అనురాగ్ కశ్యప్ నిర్మించిన ఈ సినిమా టీజర్ రిలీజ్ అయినప్పటి నుంచే వివాదాలను ఎదుర్కొంటుంది. ఒక బ్రాహ్మణ కుటుంబంలో పుట్టిన అమ్మాయి.. తన యుక్త వయస్సులని లైంగిక కోరికల గురించి చెప్పడం, వాటిని తీర్చుకోవడానికి తహతహలాడడం లాంటివి చూపించడంతో బ్రాహ్మణ సంఘాలు మండిపడ్డాయి. ఈ సినిమాను బ్యాన్ చేయాలనీ డిమాండ్ చేశాయి. ఇక బ్యాడ్ గర్ల్ సినిమా సెప్టెంబర్ లో రిలీజ్ అయ్యి మిక్స్ టాక్ ను అందుకుంది. వివాదం వలన ఎక్కువ పేరు తెచ్చుకోలేకపోయిన ఈ సినిమా ఈ నెల నుంచే జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. సినిమా బావున్నా కూడా వివాదం అవుతుందేమో అన్న భయంతో ఎవరు కూడా ఈ చిత్తం÷-రపై స్పందించలేదు. తాజాగా అక్కినేని కోడలు శోభితా మాత్రం బ్యాడ్ గర్ల్ చిత్రం తనకు బాగా నచ్చిందని పోస్ట్ పెట్టింది. 'బ్యాడ్ గర్ల్.. నన్ను నవ్వించింది.. కన్నీళ్లు పెట్టించింది. మంచి సినిమా చూసిన అనుభూతిని అందించింది. అందరూ చూడాల్సిన సినిమా.. ముఖ్యంగా అమ్మాయిలకు ఈ చిత్రాన్ని నేను సిఫార్సు చేస్తున్నాను. ఇది మనకోసం.. వర్ష భరత్ మరియు అంజలి శివరామన్ ను అభినందించాలి' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఒక్కసారిగా ఈ సినిమాపై ఎక్కడలేని హైప్ వచ్చేసింది.

# ఆంధ్రాకింగ్ తాలూకా.. ప్రోమో సాంగ్ విడుదల




ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా వస్తున్న ఆంధ్ర కింగ్ తాలూకా’ చిత్రం నవంబర్ 28న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ప్రమోషన్స్‌లో భాగంగా మూవీ నుంచి 'ఫస్ట్ డే ఫస్ట్ షో' సాంగ్ ప్రోమోను చిత్ర బృందం మంగళవారం విడుదల చేసింది. దీనికి సంబంధించిన పూర్తి పాట ఈ బుధవారం విడుదల కాబోతుంది. రామ్ పోతినేని, భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రంలో ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ పి. మహేశ్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,